

హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..
చికిత్స పొందుతున్న విద్యార్థులు.. ఆందోళనలో తల్లిదండ్రులు




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 11 నవంబర్ 2025 | 16 పేజీలు






ప్రభుత్వ పాఠశాలలో
మధ్యాహ్న భోజనం వికటించి..
17మంది విద్యార్థులకు

# అస్వస్థత..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: ప్రభుత్వ గురుకుల పాఠశాలలు.. మరో పక్క బాస్ పాఠశాలలు, ఇంకో పక్క ప్రభుత్వ రెగ్యూలర్ పాఠశాలల్లో అధికారుల నిఘా కొరవడడంతో విద్యార్థుల భోజనాల్లో సుచిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు కొరవడడంతో నిత్యం కరీంనగర్ జిల్లాలో ఎదో ఒక పాఠశాలలో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నప్పటికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మరో పాఠశాలలో మరో సంఘటన.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 25మంది విద్యార్థులలో 17మంది తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పాఠశాల ఉపాధ్యాయులు అప్రమత్తమై చికిత్స కోసం వారిని హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు.

2లో

2లో

## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు

### కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: "మోదీ గిఫ్ట్" పేరుతో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ టెన్త్ విద్యా ర్థుల పరీక్ష ఫీజు రూ.5,45, 375 మొత్తాన్ని చెల్లించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డిలు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబం ధించిన చెక్కును అందజేశారు.


## నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో అవినీతి ?

లబ్ధిదారులు బ్యాంక్ అధికారులు కుమ్మక్కు

షెడ్లు ఉండవు గొర్రెలు కనిపించవు

లబ్ధిదారు ఖాతాలో డబ్బులు

విచారణలో తేలనున్న నిజా నిజాలు




2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: నిరుద్యోగులకు, రైతులకు ఉపాధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిలకొల్పిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో కొందరు అవినీతికి పాల్పలడంతో ప్రజా దాన వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎమ్) స్కీం ప్రవేశపెట్టి రైతులకు నిరుద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల స్కీమును ప్రవేశపెట్టారు.



2లో

## గద్దలు..! కేంద్రం చుట్టు

సీసీఐ దగ్గర దళారుల పాగా

రైతును నిండా ముంచుతున్న పట్టించుకునేవారేరి

అధికారుల పర్యవేక్షణ శూన్యం

వ్యాపారులకు అడ్డగా మారిన పత్తి కొనుగోలు కేంద్రం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులు గద్దలగా తన్నుకుపోతున్నారు. రైతు పండించిన పత్తిని అమ్ముకునేందుకు సీసీఐ తీసుకొనిపోతే, అక్కడ దళారులు పాగా వేశారు. కష్టం రైతుది అయితే ఫలితం మాత్రం దళారులకు దక్కుతుంది. దళారుల బెడదా నుంచి రైతును తప్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కసాపు కిసాన్ యాప్ తీసుకవచ్చిన ఫలితం లేకుండా పోయింది.

## మూగబోయిన పల్లెలు

అశావాహుల ఆశలపై నీళ్లు.. నిరాశలో ఆశావాహులు

కోనారావుపేట ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి గవర్నర్ ఆమోదించకపోవడంతో పెండింగ్లో ఉన్న విషయం తెలిసిందే ప్రత్యేక జీవో నెంబర్ 9 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మొదటి రోజు నామినేషన్లు నమోదు కాగా ఎట్టకేలకు హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించడంతో పల్లెల్లో అప్పుడే మొదలైన ఎన్నికల సందడి తుస్సుమంది. దీంతో ఒక్కసారిగా పల్లెలు మూగబోయాయి.




2లో

2లో

# కేంద్రం చుట్టు గద్దలు..!

### సీసీఐ దగ్గర దళారుల పాగా

### రైతును నిండా ముంచుతున్న పట్టించుకునేవారేరి

### అధికారుల పర్యవేక్షణ శూన్యం

### వ్యాపారులకు అడ్డగా మారిన పత్తి కొనుగోలు కేంద్రం

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను దళారులు గద్దలగా తన్నుకుపోతున్నారు. రైతు పండించిన పత్తిని అమ్ముకునేందుకు సీసీఐ తీసుకొనిపోతే, అక్కడ దళారులు పాగా వేశారు. కష్టం రైతుది అయితే ఫలితం మాత్రం దళారులకు దక్కుతుంది. దళారుల బెడదా నుంచి రైతును తప్పించేందుకు  కేంద్ర ప్రభుత్వం కసాపు కిసాన్ యాప్ తీసుకవచ్చిన ఫలితం లేకుండా పోయింది. కేంద్రానికి రైతుల కంటే దళారుల తాకిడి ఎక్కువగా ఉంది. పత్తి కొనుగోలు కేంద్రం వద్ద దళారుల హడావిడి ఎక్కువ చేసిన, వారిని నియంత్రణ చేసేందుకు అధికారులు ఎలాంటి చర్యలు లేకపోవడం పట్ల అనుమానాలు కలిగిస్తున్నాయి. పల్లెలో రైతు వద్ద పత్తిని కొనుగోలు చేసి, రైతు పేరిట కసాపు కిసాన్ లో స్లాట్ బుక్ చేసి, కొనుగోలు కేంద్రానికి తీసుకవస్తారు. ప్రతి పని రైతు పేరిట చేసి, తేమ శాతం ఎక్కువ వచ్చేలా చేసుకొని, రైతు బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమా అయినా తర్వాత, ముందే మాట్లాడుకున్న మాదిరిగా ఎక్కువ వచ్చిన డబ్బులు దళారులు తీసుంటున్నారు. ఇదంతా  కేంద్రం వద్ద నిత్యకృత్యమైన పట్టించుకునే వారే కరువయ్యారు.  రైతును  దళారులు నిలువు దోపిడీ చేస్తున్నా, అడ్డుకునే వారు లేకపోవడంతో ఇష్టారాజ్యాంగ వ్యవహారిస్తున్నారు. జిల్లాలో ఐదు సీసీఐ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో మండలం లోని సుద్దాల గ్రామంలో సీసీఐ కేంద్రం ను ఏర్పాటు చేయగా, కేంద్రం వద్ద దళారుల బెడదా తీవ్రంగా ఉంది. రైతు నుంచి పత్తిని కొనుగోలు చేసే సమయంలోనే క్వింటాల్ కు ధర రూ. 6,200లు నుంచి రూ. 6,500లు ధర మాట్లాడుకొని కేంద్రానికి రైతు ద్వారానే తీసుక వస్తారు. అక్కడ రైతు పేరిట పత్తిని తేమ శాతం 8 నుంచి 10వరకు వచ్చేలా దళారీ పనిచేస్తాడు. సీసీఐ ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్ కు 8 తేమ శాతం: రూ.8,110లు, 9 తేమ శాతం రూ.8,028లు,10 తేమ శాతంరూ.7,947.80లు,11తేమ శాతంరూ.7,785.60లు, 12 తేమ శాతం రూ. 7785.60లు చెల్లిస్తుంది. మొదట మాట్లాడుకున్న ప్రకారం ఎంత మద్దతు ధర వస్తే అంత తిరిగి, దళారీకి ఖాతాల్లోంచి తీసి రైతు ఇచ్చేయాలి. దళారులను నమ్మి రైతు నమ్మి మోసపోవద్దని అధికారులు సూచిస్తున్నా, కట్టడి చేయడంలో మాత్రం పూర్తిగా విఫలం అవుతున్నారు. సీసీఐకి నేరుగా రైతు వెళ్లి పత్తి ని అమ్ముకునేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# మూగబోయిన పల్లెలు

### అశావాహుల ఆశలపై నీళ్లు.. నిరాశలో ఆశావాహులు

**కోనారావుపేట ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ఆమోదింపజేసి గవర్నర్ ఆమోదించకపోవడంతో పెండింగ్లో ఉన్న విషయం తెలిసిందే ప్రత్యేక జీవో నెంబర్ 9 ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. మొదటి రోజు నామినేషన్లు నమోదు కాగా ఎట్టకేలకు హైకోర్టు నాలుగు వారాల పాటు స్టే విధించడంతో పల్లెల్లో అప్పుడే మొదలైన ఎన్నికల సందడి తుస్సుమంది. దీంతో ఒక్కసారిగా పల్లెలు మూగబోయాయి. ఒక పక్క ఆశావాహుల్లో నిరుత్సాహం నెలకొంది. దీంతో గ్రామాల్లో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం ఏర్పడింది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ..ప్రస్తుతం ప్రభుత్వం బీసీలకు 23 శాతం ఉన్న రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో జారీ చేసి దానికనుగుణంగా సీట్లు ప్రకటించింది. తాజాగా కోర్టుతీర్పు నేపథ్యంలో గతంలో బీసీలకు ఉన్న 23 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు నిర్వహిస్తే 19శాతం మేర బీసీలకు సీట్లు తగ్గనున్నాయి. పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తే బీసీల్లో 19శాతం సీట్లు తగ్గి అంతే మొత్తంలో జనరల్ సీట్ల సంఖ్య పెరుగనుంది. మొత్తంగా స్థానిక ఎన్నికలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. నిరాశలో ఆశావహులు..స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు బ్రేక్ వేసిన నేపథ్యంలో ప్రధాన పార్టీల కేడర్ ఆశావాహుల్లో తీవ్ర నైరాశ్యం నెలకొంది. పంచాయతీ పాలకవర్గాలు, జడ్పీటీసీ, ఎంపీటీసీల పదవీ కాలం పూర్తయ్యి యేడాదిన్నర కాలం గడిచింది. సుధీర్ఘకాలంగా ఎన్నికలకు కోసం ఆశావాహులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ జీవో విడుదల చేయడంతో బీసీ వర్గాలకు దక్కేస్థానాల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ సైతంవిడుదలకావడంతో పెద్ద సంఖ్యలో ఆశావాహులు ఎన్నికలకు సిద్ధమయ్యారు. తాజాగా ఎన్నికల నిర్వహణ నిలిచిపోనుండటం ఆశావాహులు, ప్రధాన పార్టీలు కేడ ర్లోనైరాశ్యాన్ని నింపింది. కోర్టు తీర్పు ప్రకారం కనీసం నెల రోజుల తర్వాతే ఎన్నికల నిర్వహణపై స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా బీసీలకు రిజర్వేషన్లపై కోర్టులో తేలేవరకు వేచి చూస్తారా.. అన్నదానిపైనే ఆసక్తి నెలకొంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందోనన్న చర్చ గ్రామాల్లో కొనసాగుతోంది. ఆయా గ్రామాల్లో ఎన్నికల వాతావరణం నెలకొంది. దీంతో ఆశావాహులు తమ తమ మద్దతుదారులతో కలిసి నామినేషన్లు కూడా వేశారు. దీంతో స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడిపోయింది. రెండేళ్లుగా స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలువాలనుకున్న వారి ఆశలపై నీళ్లు చల్లినట్లయ్యిది. కొద్దిరోజులుగా అధికార యంత్రాంగం ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, సిబ్బందికి శిక్షణ, రిజర్వేషన్ల ప్రకటన, ఎన్నికల షెడ్యూల్ పై కసరత్తు చేసి పెట్టారు. హైకోర్టు తీర్పుతో ఆశావాహుల ఆశలు మరోసారి నిరాశ ఎదురయింది. ప్రభుత్వం నిర్ణయం కోసం ఆశవాలు ఎదురు చూడక తప్పడం లేదు. రిజర్వేషన్లు మారేనా.! రిజర్వేషన్లపై ఉత్కంఠగా మారింది గతంలో ఎస్సీ ఎస్టీ, బిసి ఓసి ప్రకటించిన రిజర్వేషన్లు మారుతాయ ఇవే రిజర్వేషన్లు ఉంటాయా లేక  బీసీలకు మాత్రమే మారుతాయా అని ఆశావాదులుఎదురుచూస్తున్నారు ఎస్సీ ఎస్టీ ఓసీల రిజర్వేషన్లు మారవి అని  ఆశావాదుల ఆశ నెలకొన్నది ఏదేమైనా ప్రభుత్వం వెంటనే ఎన్నికలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో అవినీతి ?

### లబ్ధిదారులు బ్యాంక్ అధికారులు కుమ్మక్కు

### షెడ్లు ఉండవు గొర్రెలు కనిపించవు

### లబ్ధిదారు ఖాతాలో డబ్బులు

### విచారణలో తేలనున్న నిజా నిజాలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** నిరుద్యోగులకు, రైతులకు ఉపాధి నిమిత్తం కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిలకొల్పిన నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీములో కొందరు అవినీతికి పాల్పలడంతో ప్రజా దాన వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ (ఎన్.ఎల్.ఎమ్) స్కీం ప్రవేశపెట్టి రైతులకు నిరుద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల స్కీమును ప్రవేశపెట్టారు. ఈ స్కీములో లబ్ధిదారులు సొంత భూమి చూపెట్టి షెడ్లు వేసి గొర్రెలు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అందులో 50 లక్షలు సబ్సిడీ కింద  కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా 10 లక్షలు లబ్ధిదారులు చెల్లించగా మిగతా డబ్బులు బ్యాంకు రుణం ఇస్తుంది. కాగా స్కీము పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంటారు. కాగా జగిత్యాల జిల్లాలో ని జగిత్యాల డివిజన్ కోరుట్ల మెట్టుపల్లి డివిజన్లో కొందరు లబ్ధిదారులు బ్యాంకు అధికారులు, పశుసంవర్ధక శాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు, కుమ్మక్కై షెడ్లు వేయకుండానే గొర్రెలు కొనుగోలు చేయకుండానే అనుమతులు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. దీంతో లబ్ధిదారుని ఖాతాలో సబ్సిడీ రుణం జమైనట్లు సమాచారంఒకే కుటుంబంలో బినామీ పేర్ల మీద మూడు నుండి నాలుగు స్కీములు పొందినట్లు ఒక్కొక్క స్కీము కోటి రూపాయల ఉండగా అందులో కొంత మొత్తం సబ్సిడీ లబ్ధిదారుల అకౌంట్ లో జామ అయినట్లు పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో ఎన్ఎల్ఎం స్కీం కింద దరఖాస్తు చేసుకొని అనుమతులు వచ్చిన షెడ్లు నిర్మాణం జరగకుండానే వాటా దనం కింద రుణం పొందడం అసలైన లబ్ధిదారులకు ఈ స్కీం అనుమతులు రాకపోవడం కొందరు అధికారులు అవినీతికి పాడడంతోనే బినామీ పేర్లతో స్కీములు పొంది సబ్సిడీలు డబ్బులు పొందుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి జగిత్యాల జిల్లాలో  లైవ్ స్టాక్ మిషన్ స్కీములో (ఎన్ ఎల్ ఎం )లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీసి నిజమైన లబ్ధిదారులకు ఈ స్కీము వర్తింప చేయాలని అవినీతికి పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** "మోదీ గిఫ్ట్" పేరుతో జిల్లాలోనీ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ  ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ప్రకటించిన  కేంద్ర మంత్రి బండి సంజయ్ టెన్త్ విద్యా ర్థుల పరీక్ష ఫీజు రూ.5,45, 375 మొత్తాన్ని  చెల్లించినట్లు  పేర్కొన్నారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి  మాడ వెంకటరెడ్డిలు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబం ధించిన చెక్కును అందజేశారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లా డుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు ఇటీవల  కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకొని, ఆమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు  లేఖ రాశారని తెలిపారు. అధికార వర్గాలు తెలియజేసిన ప్రకారం కరీంనగర్ జిల్లాలో 4,847 మంది 10వ తరగతి విద్యార్థులున్నారనీ, వారందరికీ పరీక్ష ఫీజు కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్ర సహాయ మంత్రి బండి సంజ య్ తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375ల  మొత్తాన్ని చెల్లిం చడం జరిగిందన్నారు. బండి సంజయ్ కుమార్ అందజేసిన మొత్తా న్ని చెక్ రూపంలో  జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థుల తల్లి దండ్రులు  పిల్లల పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశం తో  బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి.. 17మంది విద్యార్థులకు అస్వస్థత..

### హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు..

### చికిత్స పొందుతున్న విద్యార్థులు.. ఆందోళనలో తల్లిదండ్రులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకుల పాఠశాలలు.. మరో పక్క బాస్ పాఠశాలలు, ఇంకో పక్క ప్రభుత్వ రెగ్యూలర్ పాఠశాలల్లో అధికారుల నిఘా కొరవడడంతో విద్యార్థుల భోజనాల్లో సుచిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు కొరవడడంతో నిత్యం కరీంనగర్ జిల్లాలో ఎదో ఒక పాఠశాలలో విద్యార్థుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నప్పటికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మరో పాఠశాలలో మరో సంఘటన.. కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 25మంది విద్యార్థులలో 17మంది తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పాఠశాల ఉపాధ్యాయులు అప్రమత్తమై చికిత్స కోసం వారిని హుటాహుటిన జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ఈ సంఘటన పట్టణంలో దావనంలా వ్యాపించడంతో మీడియాతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు హుటాహుటిన పాఠశాలకు పరుగులు తీసారు. మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులను విలేకరులు ప్రశ్నించగా, భోజనంలో కుళ్లిపోయిన కోడిగుడ్ల వాసన వచ్చిందని, అన్నంలో పురుగులు ఉన్నాయని విద్యార్థులు ఆవేదనతో తెలిపారు. అస్వస్థత గురైన వారిలో 9మంది బాలికలు, 8 మంది బాలురు ఉన్నారు. భోజనం చేసిన అనంతరం మొదట ముగ్గురు విద్యార్థులు వాంతులు చేసుకున్నారని, ఆ తర్వాత కొద్ది సేపటికి మరికొంత మంది విద్యార్థులు కడుపు నొస్తుందని... కక్కొస్తుందని తెలపడంతో ఉపాధ్యాయులు అప్రమత్తమయ్యారు. మధ్యాహ్న భోజనంలో నాసిరకం వంటసామాగ్రి, చాలా రోజుల కింద పెట్టిన గుడ్ల వలన విద్యార్థులు భోజనంలో సమస్య తలెత్తడంతో అస్వస్థతకు గురైనట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఒకేసారి ఇంత మంది విద్యార్థులు అస్వస్థతకు గురికావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు సైతం ఆందోళనకు గురవుతున్నారు. సంఘటన సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు, మండల విద్యాశాఖ అధికారు లు హుటాహుటిన ప్రభుత్వ అసుపత్రికి చేరుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆహారంలో జరిగిన కలుషితంపై న్యాయ విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ వెంకట్ రెడ్డి, మండల విధ్యాధాకారి హేమలత విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకంలో పర్యవేక్షణ లోపం ఉందని, విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందని తల్లిదండ్రులు అధికారులను నిలదీసారు. రోజు మధ్యాహ్న భోజనంలో టమట, ఆలుగడ్డ, పులుసు తప్ప వేరే కూరలు పెట్టడం లేదని, రెండోసారి కూరకు పోతే.. పులుసు పోసి ఇక లేదుపో.. అంటున్నారని, సరిపడ భోజనం పెట్టడంలేదని విద్యార్థులు పాఠశాలకు వెళ్లిన అధికారులకు నిర్భయంగా వెల్లడించారు. అన్నంలో పురుగులు ఉంటున్నాయని, ఎప్పుడైన గుడ్డు పడితే కుళ్లిపోయిన వాసన వస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసారు.

### ఫుడ్ ఫాయిజన్పై ఎమ్మెల్యే, ఎంపిల ఆరా..

జమ్మికుంట ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఫుడ్ ఫాయిజన్ వల్ల 25 మంది విద్యార్థులు భోజనం చేయగా, అందులో 17మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పికి గురైన సంఘటన తెలుసుకున్నహుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్కుమార్, మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్లు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి ఫోన్ చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల పరిస్థితి నిలకడగానే ఉందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. అవసరమైతే మరింత అదునాతన చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని ఎమ్మెల్యే, ఎంపిలు కలెక్టర్కు సూచించినట్లు తెలిసింది. ఈ సంఘటనపై ప్రభుత్వ ఆసుపత్రికి జమ్మికుంట సింగిల్ వోండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్రావులు మరికొంత మంది నేతలు ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులు వారి తల్లిదండ్రులను పరామర్శించారు. రాజేశ్వర్రావు, సంపత్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో జరగరాని సంఘటనలు జరిగి విద్యార్థులు ఇప్పటికి 110 మంది ప్రాణాలు కోల్పోయారని, ఇంక ఎంతమంది ప్రాణాలు పోయాక విద్యాశాఖకు మంత్రిని నియామకం చేస్తారని వారి ప్రభుత్వాన్ని సుటిగా ప్రశ్నించారు. కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న వరుస సంఘటనలపై సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.

# సింగరేణి భవన్‌లో 39వ పీరియాడికల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం

**చర్చల వివరాలను వెల్లడిరచిన ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ సి అండ్ ఎండి స్థాయి 39వ పీరియాడికల్ స్ట్రక్చర్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. గుర్తింపు సంఘంతో జరిగిన చర్చల వివరాలను గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు వెల్లడిరచారు. సింగరేణిలో కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు కోసం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీలో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి, సమస్య పరిష్కారం చేస్తామని యాజమాన్యం అంగీకరించిందన్నారు. గత కొద్ది రోజుల క్రితం యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల ఆబ్సెంటీజం సర్క్యులర్‌పై ఎలాంటి ఒత్తిడి కార్మికులపై లేకుండా పాత విధానాన్నే కొనసాగించడానికి యాజమాన్యం అంగీకరించిందని వారు తెలిపారు. అదేవిధంగా హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయినందున, త్వరలోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభిస్తారని, అలాగే గోదావరిఖనిలో క్యాతలాబ్(గుండె జబ్బుల) హాస్పిటల్ కూడా వచ్చేనెలలోపు ప్రారంభిస్తామని యాజమాన్యం తెలిపిందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో బదిలీ వర్కర్లుగా అపాయింట్మెంట్ అవుతున్న ఉద్యోగులందరికీ ఇకనుంచి జనరల్ అసిస్టెంట్ ట్రైనీగా నియమించబడతారని వారన్నారు. పెర్క్స్ (అలవెన్స్ లపై)పై పడే ఇన్కమ్ టాక్స్ ను యాజమాన్యమే భరించాలనే విషయాన్ని ప్రభుత్వ అనుమతి తీసుకుని పరిష్కరించుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. మెడికల్ బోర్డును యధాతథంగా కొనసాగించుటకు నిర్ణయం తీసుకున్నారని వారు పేర్కొన్నారు. సింగరేణిలో జేఎంఓ 62, ఫోర్ మెన్ (మెకానికల్) 12, ఫోర్ మెన్ (ఎలక్ట్రికల్) 41, సూపర్వైజర్ (సివిల్) 1, ఆఫీస్ సూపరిండెంట్ 4, స్టాఫ్ నర్స్ 86, జూనియర్ అకౌంటెంట్ 1 లకు ఏవన్ గ్రేడ్ వారికే కాకుండా ఏ గ్రేడ్ లో ఐదు సంవత్సరాల సర్వీస్ కలిగిన పై వారందరికీ రిక్రూట్మెంట్ ద్వారా ఆఫీసర్ క్యాడర్ ఈవన్ గ్రేడ్ ఇచ్చుటకు ఒప్పుకున్నారని వారు తెలిపారు. సింగరేణి లో వివిధ డెసిగ్నేషన్స్ మార్పు విషయమై మార్చి లోపల కోల్ ఇండియా కమిటీ రిపోర్ట్ ప్రకారముగా మార్చుటకు నిర్ణయం జరిగిందని వారు తెలిపారు. చెర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం జరిగిన ఈ సమావేశంలో గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ,డైరెక్టర్ పా గౌతమ్ పొట్రు, ఇతర డెరెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుమల్ !!రావు, సంబంధిత జనరల్ మేనేజర్లు, గుర్తింపు సంఘం ఎఐటియుసి అడిషనల్ జనరల్ సెక్రెటరీ మిర్యాల రంగయ్య , డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు కే.సారయ్య, కే.వీరభద్రయ్య, వైవి.రావు, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శులు అక్బర్ అలీ, వంగ వెంకట్ తదితరులున్నారు.

## బయటపడ్డ అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహం

**ప్రత్యేక పూజలు చేసిన బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి, ఎన్టీపీసీ హిందూ వాహిని శ్రేణులు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రామగుండం ఎన్టీపీసీ ఏరియా సోలార్ ప్లాంట్ పక్కనే ఉన్న ఏరియాలో అష్టభుజాలతో సింహ వాహిని దుర్గాదేవి విగ్రహం బయటపడిరది. దుర్గ అమ్మవారి విగ్రహం గుర్తించిన స్థానికులు హిందూ వాహిని శ్రేణులకు తెలపడంతో హిందూ వాహిని శ్రేణులు అర్చకులు సతీష్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి విగ్రహాన్ని పాలతో సంప్రోక్షణ చేసి, పసుపు కుంకుమలను సమర్పించి ప్రత్యేక హారతులను ఇచ్చి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో అష్టభుజాలతో సింహ వాహినిపై దుర్గ దేవి అమ్మవారు వెలిసిన తీరు చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని శ్రేణులు కాంతాల సంతోష్ రెడ్డి, గోలివాడ శ్రీకాంత్, మిట్టపల్లి సతీష్ కుమార్, రవీందర్, సదానందం, బాబు, సాయి, మిన్ను, సంపత్, శివ, విక్కి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం శతాబ్దంనర జయంతుత్సవాల కమిటీ జిల్లా కో కన్వీనర్ గా తీగల అశోక్ గౌడ్

జూలపల్లి,ప్రభాతవార్త:



వందేమాతరం గేయం రచించబడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా జయంతుత్సవాలు నిర్వహణ కోసం జిల్లా కమిటీ ఏర్పాటు చేయగా జిల్లా కన్వీనర్ గా కోమళ్ళ మహేష్,జిల్లా కో కన్వీనర్ గా జూలపల్లి మండలానికి చెందిన తీగల అశోక్ గౌడ్, సొదరి మహేందర్ యాదవ్ లను నియమించినట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ వందేమాతర గీతం ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు నేటికీ తరానికి చాటిచెప్పేలా కార్యక్రమాలు చేపట్టానున్నట్లు తెలిపారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ లకు ధన్యవాదములు తెలిపారు.

## నేత్రదాత రామస్వామి సంస్మరణ సభ

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ఎంబాడి రామస్వామి సంస్మరణ సభను, ఓదెల లో వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు అలాగే సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి వచ్చిన బంధు మిత్రులకు సదాశయఫౌండేషన్ మండల బాధ్యులు క్యాతం మల్లేశం క్యాతం వెంకటేశ్వర్లు ఇప్పనపల్లి .వెంకటేశ్వర్లు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఫౌండేషన్ కార్యదర్శి మెరుగు భీష్మచారి చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను అందించి ధన్యవాదాలు తెలిపారు సమాజహితం కోరి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు భార్య కనకమ్మ కొడుకులు కోడళ్ళు కొమురయ్య రాజ్యలక్ష్మి ్మ శంకర్ మల్లేశ్వరి బోడు కుంటి స్వరూప మొగిలి పబ్బతి గంగమ్మ శ్రీనివాస్ మనమలు మనమరాండ్లు గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రవణ్ కుమార్,భీష్మాచారి,క్యాతం మల్లేశం లు ధన్యవాదాలు తెలిపారు.

## బావిలో పడి యువకుడు మృతి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త



మండలంలోని తారుపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు యువ కుడు బావిలో పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన సూరం శ్యాంరాజు అనే యువకుడు గత ఆదివారం రోజున బయటికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లాడని, సాయంత్రం వరకు ఇంటికి రాకపోగా, కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకీ తెలియలేదు. మల్యాల గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బాయి వద్ద చెప్పులు కనిపించడంతో, గ్రామస్తులు బావిలో వెతికగా, తెల్లవారి సోమవారం రోజున మృతుడి మృదేహాన్ని బయటికి తీశారు. మృతుడి తండ్రి సూరం మల్లయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## ఒంటరి వృద్ధురాలపై అర్ధరాత్రి దాడి చేసి దొంగతనం

మల్యాల , ప్రభాతవార్త



మల్యాల మండలం మద్దుట్ల గ్రామం లో మీనుగు లక్ష్మమ్మ (80) అనే వృద్ధురాలు ఇంటిలో ఈ నెల 9న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి గోడ దూకి వచ్చి ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న లక్ష్మమ్మను కొట్టి ఆమె రెండు చెవులకి ఉన్న కమ్మలను దొంగతనం చేసి పారిపోయినట్లు, ఈ మేరకు బాధితురాలు సోమవారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## చెట్టును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని మండలం వెంకటాపూర్ క్రాస్ వద్ద సోమవారం సాయంత్రం అదుపుతప్పి చెట్టును ఢీకొని ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు తాళ్లూరి సాయి శ్రవణ్ కుమార్ మంచిర్యాల వాసి సింగరేణి జాబ్ ట్రైనింగ్‌లో ఉన్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేసున్నారు.

## తనయుడు చేతిలో తండ్రి మృతి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :

తనయుడు చేతిలో తండ్రి మృతి చెందిన ఘటన మెట్ పల్లి లో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే పట్టణంలోని దుబ్బ పడకు చెందిన ఎల్ల గంగా నరసయ్య (74) తనయుడు ఎల్ల అన్వేష్ (32) ఆదివారం ఉదయం కర్రతో దాడి చేసిన ఘటనలో నిజామాబాదులో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు అన్వేష్ తనకు పెళ్లి చేయడం లేదని కక్షపెంచుకొని తండ్రి గంగ నరసయ్యను చంపాలనె ఉద్దేశంతోనే తలపై కర్రతో విచక్షణ రహితంగా బలంగా కొట్టడంతో తీవ్రత రక్త గాయాలయ్యాయి. నిందితుడు అన్వేష్ తన చిన్న బావ అరముళ్ళ నరేష్ కు ఫోన్ లో దాడి చేసిన ఘటన విషయాన్ని తెలిపాడు. వెంటనే మృతుని చిన్నల్లుడు నరేష్ అతని భార్య హారిక సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన గంగ నరసయ్యను మెట్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా... పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గంగ నరసయ్య చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మరణించినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు. ఈ కేసును సీఐ అనిల్ దర్యాప్తు ప్రారంభించినట్లు పేర్కొన్నారు.

## పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

తంగళ్ళపల్లి ప్రభాతవార్త

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పెట్రోల్ పోసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన మచ్చ జలంధర్ అనే వ్యక్తి ఒంటి పై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మచ్చ జలంధర్ ఆత్మహత్య చేసుకోవడం తో కుటుంబంలో, గ్రామంలో విషాదం నెలకొంది. పెట్రోల్ పోసుకోవడంతో ఘటనా స్థలంలోనే జలంధర్ ప్రాణాలు విడిచారు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం జలంధర్ మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అందెశ్రీ మరణం తెలంగాణకు తీరని లోటు

**మాజీ మంత్రి రాజేశం గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రసిద్ధ తెలుగు సాహితీవేత్త, గేయరచయిత అందెశ్రీ మరణం తీవ్రంగా బాధాకరం అని మాజీ మంత్రి తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయహే తెలంగాణ జననీ జయ కేతనం" రచించి, తెలంగాణ చరిత్రలో అందెశ్రీ అమరస్థానం సంపాదించుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన రచనలు తెలంగాణ స్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయని, ఆయన కీర్తి తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

## అయ్యప్పశబరిమల యాత్ర బస్ బుకింగ్

కోరుట్ల, ప్రభాతవార్త :



టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ టేకుల నరేష్ అయ్యప్ప గురుస్వామి బృందం తో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు. కోరుట్ల డిపో మేనేజర్ గురుస్వామి, బృందమును గత సంవత్సరం శబరిమల యాత్ర వివరాలను అడిగినప్పుడు... వారు టీ.జీ.ఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో వారి సేవలు చాలా అద్భుతమని డ్రైవర్లు కూడా చాలా మెరుగైన వారిని, మంచి నాణ్యమైన బస్సును అందిస్తారని.. శబరిమల యాత్ర బస్సు చాలా సౌకర్యంగా సుఖ వంతంగా ఉందని ఎటువంటి ఆటంకాలు లేకుండా క్షేమంగా వెళ్లి లాభంగా తిరిగి వచ్చామని అందుకే ఈ సంవత్సరం కూడా టీజీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో బస్సును శబరిమల యాత్రకు బుక్ చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ... టీజీఎస్ఆర్టిసి 30 మంది ప్రయాణికులు ఉంటే పుణ్యక్షేత్రాల సందర్శనకు, పెళ్లిళ్లకు, విహారయాత్రలకు బస్ లను వారి వద్దకే పంపిస్తామని కావున అద్దెకు బస్ లను తీసుకోవాలని, శబరిమల యాత్రలకు కూడా బస్ లను బుక్ చేసుకోవాలని బుక్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టేకుల నరేష్ గురు స్వామి,ప్రకాష్ స్వామి, నవీన్ స్వామి, పూర్ణచందర్ స్వాములు, ఆఫీస్ సూపర్డెంట్ గంగారం, అకౌంట్స్ డిప్యూటీ సూపర్డెంట్ బాబు, ట్రాఫిక్ సూపర్డెంట్ లక్ష్మయ్య, సెక్యూరిటీ హెడ్ గార్డ్ సాగర్, బస్ పాస్ రమేష్, మెకానిక్ పండిత్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి కొడుకుగా నిలిచిన కూతురు

భీమారం, ప్రభాతవార్త :



సంప్రదాయాలను పక్కన పెట్టి, తండ్రిపై తనకున్న అపారమైన ప్రేమను చాటుతూ 19 ఏళ్ల కూతురు ఆరుషి స్వయంగా కన్నతండ్రికి తలకొరివి పెట్టింది. ఈ హృదయవిదారక ఘట్టం భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో జరిగింది. ఆమె ధైర్యాన్ని, తండ్రి పట్ల ఆమె చూపిన బాధ్యతను చూసి గ్రామస్తులు, అధికారులు సైతం కన్నీరుమున్నీరన్నారు. భీమారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో లైన్మెన్‌గా విధులు నిర్వహిస్తున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన పిస్క ధనుంజయ్ ఆదివారం రోజున గుండెపోటుతో అకస్మాత్తుగా మరణించారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ధనుంజయ్‌కు ఇద్దరూ ఆడపిల్లలే కావడంతో, పితృకర్మల్లో ముఖ్యమైన తలకొరివి ఎవరు పెట్టాలనే సంశయం గ్రామస్తుల్లో కలిగింది. సాధారణంగా మగపిల్లలు మాత్రమే తలకొరివి పెట్టడం సంప్రదాయం. అయితే, ఆ సమయంలో ధనుంజయ్ పెద్ద కూతురు ఆరుషి ధైర్యంగా ముందుకు వచ్చి "మా నాన్నకు తలకొరివి నేనే పెడతాను!" అంటూ ఆరుషి ప్రకటించిన తీరు అందరి మనసులను కదిలించింది. దుఃఖాన్ని దిగమింగుకుని, తండ్రి చితికి ఆమె స్వయంగా నిప్పంటించి, తలకొరివి పెట్టింది. ఈ దృశ్యం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి చేత కంటతడి పెట్టించింది. కూతురైనా కొడుకులా నిలిచి, తండ్రికి చివరి గౌరవాన్ని అందించిన ఆరుషిపై సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ధనుంజయ్ అంత్యక్రియలకు గ్రామస్తులతో పాటు, విద్యుత్ శాఖ అధికారులు అధిక సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.

## తిప్పర్తిలోధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలన

తాసిల్దార్ ఆర్ రామకృష్ణ

**తిప్పర్తి నవంబర్ 10 ప్రభాత వార్త** తిప్పర్తి సబ్ మార్కెట్ యార్డులో పిఏసిఎస్ ధాన్యం కొలువలు కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు . గత వారం రోజులుగా ధాన్యం కొనుగోలు కేంద్రం పిఏసిఎస్ నిర్వాహకులు బస్తాకు40 కిలోల 700 ప్రభుత్వ నిబంధనలు ఉండగా వాటిని ధిక్కరిస్తూ 41 కిల 200 పైగా పెడుతున్నారని రైతులు ఆరోపిస్తుండడంతో. రైతుల వివరాలు తాసిల్దార్ రామకృష్ణ అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనల ప్రకారమే కొనుగోలు కేంద్రాలు నడపాలని రైతులకు ఎలాంటి ఆటంకం జరగకుండా చూడాలని పిఏసిఎస్ నిర్వాహకులకు హెచ్చరించారు

## ఘనంగా కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంత రాజం ఆధ్వర్యంలో కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు ముక్కెర రాజేష్,చిట్యాల సందీప్ ,ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నాగరాజు,వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్ దివాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్,కొంతం నవీన్, సాయి,విజయ్ పాల్గొన్నారు..

## ఎల్ఓసి మంజూరుకు కృషి

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణానికి చెందిన నామతాబాద్ పుష్ప అనారోగ్య సమస్యతో బాధ పడుతున్న విషయాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లకు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిమ్స్ హాస్పటల్ లోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి రూ. 2 లక్షల 75 వేల ఎల్ఓసిని వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరు చేయించారు. అందుకు సంబంధించిన సునీల్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్ఓసి మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్లకు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ పేలుడు నేపథ్యంలో కరీంనగర్‌లో విస్తృత తనిఖీలు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



ఢిల్లీలోని చారిత్రక ఎర్రకోట సమీపంలో కారులో పేలుడు సంభవించిన ఘటన నేపథ్యంలో కరీంనగర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సిపి ఆదేశాల మేరకు నగరంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, కార్గో పార్సెల్ కేంద్రం, వాహన తనిఖీలు , ఇతర రద్దీ ప్రదేశాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో బాంబు స్క్వాడ్ , పోలీస్ జాగిలాల బృందాలు పాల్గొంటున్నాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు. పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే, తక్షణమే డయల్ 100 కు లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670744 కు సమాచారం ఇవ్వాలని సీపీ ప్రజలను కోరారు. ప్రజలు భద్రతా చర్యలకు సహకరించాలని, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.






## సాయి జీనియస్ హై స్కూల్‌లో లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ - 2025

కోరుట్ల, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో ఈ రోజు ఘనంగా సైన్స్ ఫెయిర్ (లెర్నర్స్ లీడ్ కాన్ఫరెన్స్ – 2025) నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్, సోషల్, లాంగ్వేజ్ విభాగాలకు సంబంధించిన సృజనాత్మక మోడళ్లను ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థుల ప్రతిభ, ఆవిష్కరణా తపన, ఆలోచనా శక్తి అందరినీ ఆకట్టుకుంది. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ,విద్యార్థుల్లో సైన్స్, సోషల్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు, సృజనాత్మకతను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ ఫెయిర్ ద్వారా పిల్లలు తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించే అవకాశాన్ని పొందారని తెలిపారు. పిల్లలు రూపొందించిన ప్రయోగాలు సందర్శ కులను ఆకట్టుకున్నాయి. ఉత్తమ ప్రాజెక్టులు, ప్రదర్శనలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని, విద్యార్థులను ప్రోత్సహించారు.

## ప్రజాకవి అందేశ్రీ కి ఘన నివాళులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ప్రజాకవి అందేశ్రీ నిరుపేద కుటుంబంలో పుట్టి, కష్టాలకడిలో జీవితాన్ని ప్రారంభించి, ఎప్పుడు సాదాసీదాగా కనిపించే మహోన్నత శిఖరం, తెలంగాణ వాగ్గేయ కారుడిగా, గొప్ప పాటల రచయితగా, సహజ సిద్ధ బానిని ప్రదర్శించి, తనకంటూ ఒక గొప్ప ప్రత్యేకతను సంతరించుకున్న మహోన్నతమైన నేత జయ జయహే తెలంగాణ నాలుగున్నర కోట్ల తెలంగాణ జాతీయ గీతాన్ని రచించిన సుప్ర సిద్ధ కవి రచయిత అందేశ్రీ లేరు అన్న మాట మేము జీర్ణించుకోలేకపోతున్నాము అని వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రాథమిక పాఠశాల యస్ ఆర్ యస్ పి క్యాంప్ గడి కల్లూరు రోడ్ కోరుట్ల విద్యార్థిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు మోనం పాటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,పూర్ణ చందర్, రాజా కుమార్,ధన లక్ష్మి, సుమలత, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అందెశ్రీ మృతి పట్ల ప్రమోద సాహితీ సంతాపం

చిట్యాల, నవంబర్ 10, ప్రభాతవార్త :

ప్రముఖ సినీ గేయ రచయిత, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు అందెశ్రీ (అందె ఎల్లయ్య) మృతి పట్ల ప్రమోద సాహితీ తరపున ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్, సోమవారం ఒక ప్రకటనలో సంతాపాన్ని వ్యక్తం చేశారు. అందెశ్రీ రచనలు తెలంగాణ స్ఫూర్తిని ప్రతిబింబించాయని, ఆయన సాహిత్య సేవలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు పేర్కొన్నారు.

## అంతర్గాం ఆకెనపల్లిలో ఆధ్యాత్మిక శోభ

**భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్ఠాపన**

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**

మండలంలోని ఆకెనపల్లి గ్రామంలో భూలక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. దాతలు గాదె స్రవంతిసుధాకర్ దంపతుల ఆర్థిక సహకారంతో ఈ ప్రతిష్ఠాపన వేడుకను సకల శుభ ముహూర్తాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, యాగ కార్యక్రమాల్లో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ పెద్దలు, యువత, మహిళా సంఘాలు సహకారంతో ఈ వేడుక విజయవంతమైంది. ఈ సందర్భంగా దాత గాదె సుధాకర్ మాట్లాడుతూ... కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన గ్రామ ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తమ గ్రామం అభివృద్ధి దిశగా సాగేందుకు తాను ఎల్లప్పుడూ



ముందుండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. గాదె సుధాకర్ సేవా మనస్తత్వాన్ని గ్రామ ప్రజలు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆయన గ్రామానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, గ్రామాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పనుల పట్ల ఆయన చూపుతున్న శ్రద్ధ, నిబద్ధతను అందరూ కొనియాడారు. ఈ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పాల్గొని దాత దంపతులను అభినందించారు.

## 'మాయావినోదం'లో పాల్గొన్న ఇంద్రజాలికుడు మేజిక్ రాజా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం రాత్రి జరిగిన 'మాయావినోదం' మేజిక్, మిమిక్రి, మైమ్ ముగింపు వేడుకలలో గోదావరిఖనికి చెందిన ఇంద్రజాలికులు మేజిక్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఫ్లాష్ మేజిక్ ప్రదర్శించి, ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి అతిథులుగా హాజరైన భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాల కృష్ణ, కార్యక్రమ నిర్వాహకులు కేంద్ర బాల సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత చొక్కాపు వెంకటరమణ, జీవీఎన్ రాజు, మల్లం రమేష్, సామల వేణు, మిమిక్రీ శ్రీనివాస్, మైమ్ మధు, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురామ్ చేతుల మీదుగా జ్ఞాపిక, సర్టిఫికెట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెజీషియన్స్ అసోసియేషన్, స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, నియర్ అండ్ డియర్, గోదావరి సరిగమలు, రామగుండం యూ ట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు మేజిక్ రాజాను అభినందించారు.

## పారిశుద్ధ్య మెరుగుదలకు చర్యలు

**అదనపు కలెక్టర్ జె. అరుణ**

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**

నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు సిబ్బంది సమర్థవంతంగా పనిచేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ...పారిశుద్ధ్య నిర్వహణలో దృష్టికి వచ్చిన సమస్యలను అదే రోజు పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలో సేకరించిన తడి చెత్తను రీసైక్లింగ్ కోసం కంపోస్ట్ యార్డ్ కు తరలించాలి. ప్రతి స్వచ్ఛ ఆటో కనీసం రెండుసార్లు పూర్తి సామర్థ్యంతో డంపింగ్ యార్డ్ కు తప్పనిసరిగా వెళ్లాలని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ విద్యా సంస్థ, వసతి గృహాల్లో కార్పొరేషన్ సిబ్బంది పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని సూచించారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పారిశుద్ధ్య తనిఖీలు చేపట్టడంతో పాటు, కార్పొరేషన్ ద్వారా శానిటరీ సర్టిఫికేట్ పొందేలా యాజమాన్యాలకు అవగాహన కల్పించాలి. నిషేధిత ప్లాస్టిక్ వాడినా, అపరిశుభ్ర వాతావరణంలో అనారోగ్యకరంగా పదార్థాలు తయారు చేసి విక్రయించినా, చెత్తను బయట పడవేసినా బాధ్యులకు జరిమానా విధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, శానిటరీ జవాన్లు, మెప్మా టీఎంసీ మోనిక, సీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం ముఖ్యమని హితవు పలికి పోరాడిన అందెశ్రీ

**సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మానవత్వం ముఖ్యమని హితవు పలికి పోరాడిన జన కవి, ప్రజా వాగ్గేయకారుడు అందెశ్రీ అని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందె శ్రీ హఠాన్మరణం చెందటం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ, అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతి తెలియజేశారు. అన్నింటికీ మించి, తెలంగాణ ఆత్మగా కొనసాగిన అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీవ్రమైన లోటని, అందెశ్రీ సృష్టించిన ప్రజాహిత సాహిత్యాన్ని, సంస్కృతిని నేటి తరం కవులు, కళాకారులు, గాయకులు ఆలోచన పరులు అలవర్చు కోవలసిన అవసరం ఎంతగానో ఉన్నదని, అందెశ్రీకి సిపిఐ పెద్దపల్లి శాఖ తరఫున నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండలం పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జూలపల్లి వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం చైర్మన్ కొంజర్ల వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రంలో మద్దతు ధరను పొందాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంఘ డైరెక్టర్లు గొట్టిముక్కల రవీందర్ రెడ్డి, ఉయ్యాల వెంకటేశం, మద్దెల స్వామి, మాజీ ఉప సర్పంచ్ బొజ్జ శ్రీనివాస్, గొట్టిముక్కల సురేష్ రెడ్డి, తీగల అశోక్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పత్రానికి డబ్బులు

**ఓ కార్యదర్శి పని తీరుపై పలువురు విమర్శలు**

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లాకు కూత వేటు దూరంలో గల గ్రామపంచాయతీలో ప్రజలకు సేవ చేయాల్సిన కార్యదర్శి విధులను విస్మరించి, గ్రామంలో ప్రజలకు ఏ రకమైన అనుమతులు కావాలన్నా చెయ్యి తడిపితే తప్ప పనులు జరగడంలేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల అవసరాలను ఆసరాగా చేసుకుని అవినీతికి పాల్పడుతూ, డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడు. ప్రతిరోజు 50 కిలోమీటర్ల దూరం నుండి విధులకు వాస్తు ఉద్యోగంలో సమయం ఏమాత్రం పాటించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రజలకు సంబంధించిన, ఇంటి నంబర్ కేటాయింపు, కొత్త నీటి కనెక్షన్, విరాసత్, భూమి పేరు మార్పిడి భవన నిర్మాణ అనుమతులు, మరణ ధృవీకరణ పత్రాల జారీ వంటి ప్రతీ చిన్న పనులకు సైతం డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు కార్యదర్శి అవినీతి ఆగడాలను అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## గోదావరిఖనిలో బుధవారం మహా హారతి

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకుని గోదావరిఖనిలో గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 12న (బుధవారం) సాయంత్రం మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమితి రాష్ట్ర కార్యదర్శి, భాజపా (తీరిశి) నాయకులు క్యాతం వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు. సకల చరాచర సృష్టికి జీవనాధారమైన జలాన్ని పూజించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతగా, కర్తవ్యంగా భావించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 2012వ సంవత్సరం నుంచి కార్తీక మాసంలో తెలంగాణలోని గోదావరి నదికి హారతి కార్యక్రమాన్ని చేపడుతున్నామని, 14 ఏళ్లుగా నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని వెంకటరమణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాటి పెళ్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గుండ మంజుల, అంశాల వీరేశం, గుండా రమేష్, మంగళ సింగ్, తనుకు మంజుల, గందె శ్రీ భవాని, ఆవునూరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కవి అందెశ్రీకి ఘనంగా నివాళులర్పించిన భారత సురక్ష సమితి నాయకులు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త**



భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సోమవారం జగిత్యాల పట్టణ లో ప్రజా కవి అందెశ్రీ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఏ సి స్ రాజు అక్కినపెల్లి కాశీ నాదం , చిట్ల గంగాధర్, ఎడమల వెంకట్ రెడ్డి, వేముల పోచమల్లు, సత్యనారాయణ, బందారి మల్లికార్జున్, తునికి అంజన్న, విఠల్ , నారెందుల శ్రీనివాస్ పాల్గొన్నారు

## దొంగతనం కేసులో నేరస్తునికి జైలు శిక్ష

జూలపల్లి, ప్రభాతవార్త: పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేరస్తుని వివరాలు గుర్రం కోటేశ్వరరావు(29) ఖమ్మంకు చెందిన వ్యక్తి జూలపల్లి మండలం తేలుకుంట గ్రామానికి చెందిన మారం మల్లేశం ఇంటిలో దొంగతనం జరిగినదని 23.1.2024 ఫిర్యాదు ఇవ్వగా అప్పటి జూలపల్లి ఎస్సై ఏ.వెంకటకృష్ణ కేసు నమోదు చేసినారు. తరువాత వచ్చిన ఎస్సై ఎన్. శ్రీధర్ కోర్టులో చార్జి షీట్ దాఖలు చేసినారు. సుల్తానాబాద్ కోర్ట్ లో విచారణ జరిపి, జడ్జి ఇరువురి వాదనలు విని తదనంతరం నేరస్తునికి 1 సంవత్సరం, 6 నెలలు కఠిన కారాగార జైలు శిక్ష 50/ రూపాయలు జరిమానా విధించినాడు. జూనియర్ సివిల్ జడ్జి కం జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ సుల్తానాబాద్ దుర్గం గణేష్ శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్. ప్రసాద్ రావు సాక్షులను ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు. పెద్దపల్లి డిసిపి. పి. కరుణాకర్, జి. కృష్ణ ఏసీపీ పెద్దపల్లి పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సిఐ సుబ్బారెడ్డి ప్రస్తుత జూలపల్లి సిహెచ్. సనత్ కుమార్, కోర్ట్ కానిస్టేబుల్.!! శ్రీనివాస్ లను సిపి రామగుండం!! అభినందించారు.

## నేడు సర్దార్ 150 యూనిటీ మార్చ్

**జిల్లా యూత్ ఆఫీసర్ వెంకట రాంబాబు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

దేశ నిర్మాణం దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ 150 యూనిటీ మార్చ్ను 2025 నవంబర్ 11 మంగళవారం రోజున ఉదయం 9:30 నిమిషాలకు జగిత్యాల స్వామి వివేకానంద మినీ స్టేడియం, గొల్లపల్లి రోడ్, జగిత్యాల్ నుండి పాదయాత్ర ప్రారంభమై న్యూ బస్ స్టేషన్ సర్కిల్ వరకు వెళ్లి అక్కడనుండి మళ్లీ స్వామి వివేకానంద మినీ స్టేడియం వరకు నిర్వహించనున్నారు కావున సర్దార్ 150 యూనిటీ మార్చ్లో చురుకుగా పాలుపంచుకోవాల్సిందిగా యువతకు, విద్యార్థులకు, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పత్రికా ప్రతినిధులు, తెలంగాణ పౌరులకు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయ వంతము చేయవలసినదిగా జగిత్యాల డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు కోరారు.

# జాతీయస్థాయిలో మెట్‌పల్లి మున్సిపాలిటీకి గుర్తింపు

## స్వచ్ఛభారత్ వెబ్ సైట్ లో చెన్నకేశవ స్వామి కోనేరు






**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త** :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా మెట్ పల్లి మున్సిపాలిటీకి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల స్వచ్ఛతా హి సేవలో భాగంగా పురాతన ఆలయాలు పురాతన కట్టడాలు నదుల పరిశుభ్రత కోసం పారిశుద్ధ పనులు సెప్టెంబర్ 17 నుండి 16 రోజులపాటు దేశవ్యాప్తంగా నిర్వ హించారు. కాగా మెట్ పల్లి మున్సిపాలిటీలో అతి పురా తనమైన శ్రీ చెన్నకేశవనాథ స్వామి ఆలయం కోనేరు ను శుభ్రం చేసి పురపాలక శాఖ పరిపాలన విభాగం డైరెక్టర్ వెబ్సైటుకు మెట్ పల్లి మున్సిపాలిటీ అధికారులు కోనేరు ఫోటోలను పంపించారు. రాష్ట్ర సిడిఎంఏ డైరెక్టర్ కేంద్ర స్వచ్ఛ భారత్ మిషన్ కు మెట్ పల్లి కోనేరు పారిశుద్ధ్య పనులు చేయకముందు, పరిశుభ్రం చేసిన తర్వాత ఫోటోలను పంపించారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛభారత్ వెబ్సైట్లో కొన్ని సెకన్ల నిడివి గల శ్రీ చెన్నకేశవ నాథ స్వామి ఆలయ కోనేరు వీడియో చిత్రం, అలాగే కోనేరు ఫోటోలు పొందుపరిచారు. కాగా జాతీయస్థాయిలో మెట్ పల్లి మున్సిపాలిటీకి అరుదైన గౌరవం దక్కినందుకు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ సానిటరీ ఇన్స్పెక్టర్ అక్రమ్ కుమార్ కు పారిశుద్ధ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# అందెశ్రీకి నివాళులర్పించిన జ్ఞానోదయ కళాశాల.

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:**



పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ పోరాట వీరుడు కవి తెలంగాణ రాష్ట్ర జయ జయహే తెలంగాణ గేయ రచయిత అందేశ్రీ మృతి చెందడం బాధాకరమని వారికి జ్ఞానోదయ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు ఆయన చిత్రపటానికి సోమవారం పూలమాల వేసి మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆయన కవిత్వము ద్వారా భారతదేశానికి తెలంగాణ సాంప్రదాయాలు, తెలియజేశారని తెలంగాణ కోసం ఆయన గీతాలతో తెలంగాణ ప్రజల గుండెలను చిరస్థాయి నిలిచిపోయారు. కవిగా తెలంగాణ పై ఎన్నో పాటలు కవిత్వాలు రచించారని అటువంటి వ్యక్తి మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారని అన్నారు.ఈ మృతి చెందడంకార్యక్రమంలో కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకట్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గీర్వాణి పాఠశాలలో అందెశ్రీ కి ఘనంగా నివాళులు

**చొప్పదండి ప్రభాతవార్త,**



తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ సృష్టికర్త అందే శ్రీ కి చొప్పదండి పట్టణంలోని గిర్వాణి యాజమాన్యం విద్యార్థులు ఘనంగా నివాళులను అర్పించారు, గిర్వాణి పాఠశాల ప్రిన్సిపాల్ సొప్పరి ప్రతాప్ అందే శ్రీ గురించి వివరిస్తు వారు ఎన్నో అవర్డ్స్ అందుకోవడం జరిగిందని ,వారు ఎన్నో మహనీయమైన రచనలు అందించరని మన తెలంగాణ కివన్నో సేవలు సమకూర్చారని తెలిపారు.ఈ కార్యక్రమమ్ లో కోఆర్డినేటర్ కోడూరి నాగరాజు,సిరిపురం శ్రీనివాస్,యోగా మాస్టర్ ,వైస్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఆ మహనీయునికి ఘనంగా నివాళ్ళు అర్పించారు

# ములుగుపల్లిలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల పర్యటన

**మహముత్తారం, నవంబర్ 10, ప్రభాతవార్త**

మహముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామంలో సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారులు సోమవారం పర్యటించారు. ఈసందర్భంగా మండల అధికారులు సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందమైన అనురాగ్ రంజన్ పటాస్, రాజ్ క్రిష్ణ ఝా, విపాశాయన తన్వాస్, క్రిష్ణ సి, విశేష్ సింగ్, తూషర్ సింగ్‌లకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మి, ఎంపీడీఓ నిశాంత్, తహశీల్దార్ దందు శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారిణీ అనూష, ఏపీఓ కుమార స్వామి, ఏపిఎం వనిత, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు దీప్తి, పశువైద్యాధికారి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వ్యాసరచన క్విజ్ పోటీల నిర్వహణ

**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 10:**




స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలోటీ శాట్ మరియు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల అసోసియేషన్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అసో సియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థు ల మేధోశక్తి ,సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం,విద్యార్థులు చురుకుగా పాల్గొనడం చాలా సంతోషం అని అన్నారు . అలాగే విద్యార్థులు ఇలాంటి ఏ పోటీలలో అయినా పాల్గొనే అవకాశం వస్తే వదులు కోవద్దు అని, అందరికి బహుమతులు రాకపోయినా స్ఫూర్తి గా తీసుకోవాలని సూచించారు .వ్యాస రచన పోటీలలో మొదటి స్థానం లో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థినీ, కే. క్రిష్ణ,ఉపన్యాస పోటీలలో వాజేడు జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన సి.హెచ్ మహేష్, క్విజ్ పోటీలలో ఏటూరునాగారం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బోడ సహస్ర లక్ష్మి విజేతలుగా నిలువడం జరిగిందన్నారు. వీరు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పీఆర్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కోకిల శ్రీరంగం టీఎస్ యుటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు పొడెం సమ్మయ్య, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఉపాధ్యాయులు ఎస్. పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :**

మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ !! రీసర్చ్ ఇన్స్టిట్యూట్ సౌజన్యంతో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మెట్ పల్లి పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపికైన వెల్లుల్ల విద్యార్థి

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మండలంలోని వెల్లుల్ల ప్రభుత్వ పాటశాల విద్యార్థి గొర్ల శ్రీచరన్ రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు ఎంపికైనట్లు పాటశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.టిపాట్ నెట్వేర్క్స్,టీఎస్జిహెచ్ఎంఏ సంయుక్తంగా నిర్వహించిన జగిత్యాల జిల్లా స్థాయి పోటీల్లో మెటుపల్లి మండలం వెల్లుల్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి గొర్ల శ్రీచరణ్ ఉపన్యాసం

# సంఘాల బలోపేతం కోసం శిక్షణ కేంద్రాలు

**మల్లాపూర్,ప్రభాతవార్త:**

మల్లాపూర్ మండలం కనక సోమేశ్వర మండల సమైక్య మల్లపూర్ మండలములో సోమవారం రోజున సమావేశం, శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సమావేశంలో జిల్లా సీఆర్పి శారద మాట్లాడుతూ సంఘాల బలోపేతం సామాజికంగా ఆర్థికంగా సంఘాల బలోపేతానికి శిక్షణ ఇవ్వడం జరిగిందని, సెర్ప్ ద్వారా చట్టం ప్రకారం 1995 సహకార చట్టం ప్రకారంగా పద్ధతులు నేర్పించడం, నిర్ణయాలు తీసుకోవడం బాధ్యతలు తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదిగేటట్లు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎపిడి సునీత,డిపిఎం నారాయణ,మండల సమైక్య అధ్యక్షురాలు ఆకుల తేజశ్రీ,సిఆర్పి కళావతి,ఐబీ ఏపీఎం గంగాధర్,ఇంచార్జి ఏపీఎం శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# జనరల్ నాలెడ్జి లో విద్యార్థి ప్రతిభ

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండల పరిధిలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థి చాతర్ల హర్షిత్ కుమార్ టీ పాట్ తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి జనరల్ నాలెడ్జ్ టెస్టు లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి 1వ స్థానం లో నిలిచిన సందర్బంగా చొప్ప దండి మండల విద్యాధి కారి పి .మోహన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీక్షితులు శ్రీనివాస్ ఉపాధ్యా యులు పి.లక్ష్మణ్ కుమార్ ,కానుగంటి రాజమోళి, గంగాధర్, వెంకటేశ్వర్‌రావు, శ్రీకాంత్, ఉమాదేవి ,ప్రార్థన , అనిత, చంద్రశేఖర్ విద్యార్థులు తల్లిదండ్రులు చాతర్ల హర్షిత్ కుమార్ ను అభినందించారు. మండల విద్యాధికారి ఉపాధ్యాయ బృందము హర్షిత్ కుమార్ ను అభి నందించారు, ఇతను రాష్ట్ర స్థాయిలో కూడా మొదటి స్థానంలో నిలవాలని కోరారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ఆగిపోయిన పెళ్లి.

.తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త)..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బాబాజీ కాలనీలోబాల్య వివాహాన్ని ఐసిడిఎస్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అడ్డుకున్నారు.మండల కేంద్రానికి చెందిన ఇనుకొండ లక్ష్మణ్,రాజేశ్వరి దంపతుల కుమారుడుతో ఆర్ అండ్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామం వేములవాడకు చెందిన మేకల రమేష్, సమ్మవ్వల కూతురుతో సోమవారం వివాహం జరగనుంది.మరికొద్ది సేపట్లో వివాహం జరగనుండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి పెళ్లికూతురు మైనర్ అంటూ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్ కు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న అధికారులు వివాహం జరుగుతున్న ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి వివాహం జరగకుండా ఫంక్షన్ హాల్ కు తాళం వేయించారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని, సౌజన్య, చైల్డ్ వెల్ఫేర్ కోఆర్డినేటర్ స్రవంతి వరుడు ఇంటి వద్దకు వెళ్లి



కుటుంబ సభ్యులకు బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. అనంతరం వివాహాన్ని నిలిపివేశారు.మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి బాల్య వివాహాలపై అవగాహన కల్పించి ప్రజల్లో చైతన్యం తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు..

## పంచాయతీ కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం

.తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త)..

గ్రామపంచాయతీ వర్కర్స్,ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తంగళ్ళపల్లి మండల జనరల్ బాడీ సమావేశం బద్దెనపల్లి లో యూనియన్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ మేరకు సమావేశంలో మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో పనిచేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి,నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ హాజరై మాట్లాడుతూ గ్రామాలు పచ్చదనం, పరిశుభ్రంగా ఉంచడం కోసం తమ ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా అహర్నిశలు కష్టపడి పని చేస్తూ సేవలందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని స్థానికంగా మండలంలో కార్మికులకు రక్షణ,మౌలిక సదుపాయాలు కల్పించి పనిముట్లు అందించాలని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికుల



సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ల సాధన కోసం రాబోయే రోజుల్లో కార్మికులందరూ పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరంనూతన కమిటీని ఎన్నుకున్నారు.మండల గౌరవాధ్యక్షులుగా బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షులుగా కంసాని రవీందర్,మండల కార్యదర్శిగా మాట్ల ఎల్లవ్వ,మండల కోశాధికారిగా రడం పద్మ,మండల ఉపాధ్యక్షులుగా ఎర్ల శ్రీనివాస్, పసుల రమేష్,లింగంపల్లి ప్రవళిక,మండల సహాయ కార్యదర్శులుగా వెలిశాల పోచయ్య,తుమ్మల రాములు,పొన్నాల పర్శరాములు,బడుగు రేణుక లు నియామకమయ్యారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

# రోడ్డు మరమ్మతుల నిర్లక్ష్యంపై విద్యార్థుల ధర్నా రాస్తారోకో

గంభీరావుపేట, ప్రభాతవార్త:




వరద ఉధృతికి కొట్టుకుపోయిన గంభీరావుపేట మండలం లింగన్నపేట తాత్కాలిక రోడ్డు మరమ్మత్తుల నిరక్ష్యంపై విద్యార్థులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. పనుల నిరక్ష్యం నిరసిస్తూ మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రధాన రహదారిపై సోమవారం విద్యార్థులు బైఠాయించారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ గోండ్లే తిరుపతి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంభీరావుపేట లింగన్నపేట మధ్యలో నిర్మించ తలపెట్టిన బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టకపోవడం, తాత్కాలికంగా వేసిన రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొట్టుకపోయి మూడు నెలలు కావస్తున్నా మరమ్మతు పనులు చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రానికి చెందిన విద్యార్థులు ముస్తాబాద్ మండల కేంద్రానికి వెళ్లాలన్న అక్కడినుండి ఇక్కడికి రావాలన్నా విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు కళాశాలకు రావాలన్నా తిరిగి ఇంటికి వెళ్లాలన్న లింగన్నపేటలో దిగి వాగులోనుండి నడుచుకుంటూ వెళ్లే పరిస్థితి నెలకొని ఉందన్నారు. లేనిపక్షంలో నిత్యం విద్యార్థులు నర్మాల క్యాంపులో దిగి మండల కేంద్రంలోని కళాశాలకు నడుచుకుంటూ రావలసిన పరిస్థితి నెలకొందని వాపోయారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్నందున ఇప్పటికైనా త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి తాత్కాలిక రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు భీష్మించి రోడ్డుపై కూర్చోవడంతో విషయం తెలుసుకున్న స్థానిక తహసిల్దార్ మారుతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని నాలుగు రోజుల లోపు తాత్కాలిక రోడ్డు పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో విద్యార్థులు శాంతించి ఆందోళన విరమించారు.

## టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తం చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ పరీక్ష ఫీజు చెల్లించారు. సిరిసిల్ల జిల్లాలో 3948 మంది విద్యార్థులున్నారు. వీరందరి పక్షాన పరీక్ష ఫీజు మొత్తాన్ని బండి సంజయ్ చెల్లించారు. కేంద్ర మంత్రి తరపున సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిని గోపీ ఆధ్వర్యంలో జిల్లా నేతలు గరీమా అగర్వాల్ ను కలిసి 4,93,500 రూపాయల చెక్ అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారే కావడం, వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్ష ఫీజు కూడా చెల్లించలేకపోతున్నారని తెలుసుకున్న బండి సంజయ్ ఈ మేరకు తన వేతనం నుండి ఆ మొత్తాన్ని చెల్లిస్తానని ఇటీవల ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారు. అనుకున్నట్లుగా ఆ మొత్తాన్ని చెక్ రూపంలో అందజేశారు. అతి త్వరలోనే "మోదీ గిఫ్ట్" పేరుతో సర్కారీ స్కూళ్లలో 9వ తరగతి చదువుకునే విద్యార్థులకు సైతం సైకిళ్లను పంపిణీ చేయనున్నారు. ఈ కార్యక్రమంలో శీలం రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు






## మెడికల్ సీటు సాధించిన లాస్యకు సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవా



బీడీఎస్ సీటు సాధించిన ముంజ లాస్యను గౌడ సంఘ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు.పట్టుదలతో చదివి లాస్య సీటు సాధించడం పట్ల పలువురు సభ్యులు కొనియాడుతూ ఆమెకు శాలువాతో సత్కరించారు.కాంగ్రెస్ నాయకులు కాసుపాక శంకర్,మామిడి రాజు లాస్యకు సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలోగౌడ సంఘ అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, సభ్యులు అంతటి రమేష్,బండారి శ్రీనివాస్,ముంజ భాస్కర్,కొయ్యడ భాస్కర్,బండారి రాజు,అంతటి సత్యం, అంతటి శ్రీనివాస్, అంతటి శ్రీకాంత్, కొయ్యడ సత్యనారాయణ, బండారి సత్తయ్య, అంతటి బాలయ్య,లింగయ్య,భూపతి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి దాతల విరాళం

ఇల్లంతకుంట, ప్రభాతవార్తఇల్లంతకుంట



మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి పలువురు దాతలు సోమవారం బాసటగా నిలిచారు.గ్రామానికి చెందిన తూముకుంట మోహన్‌రెడ్డి,కట్ట నరసింహారెడ్డి,మారుపాక అనిల్లు దాదాపు 18 వేల రూపాయలు విలువ చేసే 30 కుర్చీలు విరాళంగా అందజేశారు.అంతే కాకుండా గ్రామానికి చెందిన మామిడి రాజు,కాసుపాక శంకర్, పర్స ఐలయ్యలు టేబుళ్ళు,హైమాస్ లైట్లు విరాళంగా ఇచ్చారు.దాతలకు గౌడ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్ ఔదార్యం

.తంగళ్ళపల్లి,(ప్రభాతవార్త).

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కి చెందిన చలిమేట రవి తల్లి అనారోగ్యంతో మృతి చెందగా నిరుపేద కుటుంబానికి మాజీ సర్పంచ్,బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు అంకారపు రవీందర్ 50 కేజీల బియ్యం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆపదలో సాయం అందించి అండగా నిలిచిన మాజీ సర్పంచ్ కు రవి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బహుజన సమాఖ్య అధ్యక్షులు కందుకూరి రామ గౌడ్,రవి,శివ తదితరులున్నారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: ప్రతి సోమవారం ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్ లో పెట్టవద్దని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి 86 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులకు అందజేసి, గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్కరించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. మండలాల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ ఇండ్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో 24 గంటల హనుమాన్ చాలీసా పారాయణం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో, 24 గంటల హనుమాన్ చాలీసా పారాయణం ముగింపు,సత్సంగ్, భజనలు, హనుమత్ సమేత నాగేంద్ర ప్రతిష్ట, మహోత్సవంలో భాగంగా ఈ రోజు చివరి రోజు సోమవారం, ఉదయం దేవతార్చన, దర్శ న్యాసం, యంత్ర స్థాపన, ఆంజనేయ, నాగేంద్రుల,మూర్తి ప్రతిష్ట, నేత్రోన్మీలనం, ప్రాణ ప్రతిష్ఠ, పాయస్థి త హోమం, బలిహరణం,మహా పూర్ణాహుతి,కలి షోడ్వా సనం, అవభృత స్నానం, తీర్థ ప్రసాద వితరణ, మహా అన్నప్రసాదంతో ఈనాటి కార్యక్రమాలు ముగిశాయని, నిర్వాహకులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, అంజయ్య శర్మ, ప్రముఖ వాస్తు,జ్యోతిష,పౌరాణిక, పండితులు, శ్రీమాన్ నంబి వేణుగోపాలాచార్య కౌశిక, మంగళ శాసనాలతో వారి మనుమడు నంబి వాసుదేవాచార్య, ప్రముఖ పౌరాణిక పండితులు సబా పతి, బ్రహ్మశ్రీ తిగుళ్ల విష్ శర్మ, అజయ్ శర్మ,భరత్ శర్మ, సృజన్ శర్మ సూరజ్ శర్మ, విష్ణుశర్మ, కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడుభోగ గంగాధర్, బోగరాజ కుమార్, గాదాసు రాజేందర్, కొక్కుల ప్రభాకర్, మాన పురి మహేష్, వేముల శంకర్, కస్తూరి నరేష్, కొప్పు సందీప్, మం చాల జమున, మ్యాన శబరి, సాంబారి కళావతి, గౌరీ శ్రీనివాస్, ఎలిగేటి నరసయ్య, మోత్కూరి గంగాధర్, గుడికందుల వెంకన్న, కోటగిరి శ్రవణ్ కుమార్, జిల్లా ప్రభాకర్,యాదగిరి మారుతీరావు,భక్తులు మతలు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### అర్జీదారుల సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్ లు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూధన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవే క్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీ మరణం తెలంగాణ జాతికి తీరని లోటు

### అందెశ్రీ కి పద్మశ్రీ అవార్డు ప్రకటించాలి

### మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;



అందె శ్రీ మరణం తెలంగాణ ప్రజలకు తీరుల లోటు అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుప్రజాకవి, జానపద వాగ్గేయకారుడు అందెశ్రీ మృతి పై సంతాపం వ్యక్తం చేస్తూ, సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అందెశ్రీ చిత్ర పటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రెండు నిమిషాలు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..అందెశ్రీ రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ..జననీ జయ కేతనంతోపాటు ఆయన రాసిన పాటలు ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి రగిలించాయి. అన్నారుతెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు సాహితీ వేత్తగా, సమాజానికి మాయ మై పోతున్నాడు మనిషన్నవాడు అని పాటలో అంతరించి పోతున్న మానవ విలువలకు అద్దం పట్టేలా రాసి సమాజాన్ని నెలకొల్పారు అన్నారు.అందెశ్రీ రాసిన జయ జయహే గీతాన్ని సి ఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర గీతంగా ప్రకటించారు అన్నారుఅందెశ్రీ కి 2014 లో రాష్ట్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డ్ కోసం ప్రతిపాదించినప్పటికీ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది అన్నారుఅందెశ్రీ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, పద్మశ్రీ అవార్డ్ ప్రకటింప చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జీవన్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ దుర్గయ్య గాజుల రాజేందర్ రాధా కిషన్ రావు గంగాధర్ భూమా గౌడ్ పూర్ణచందర్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ళు, ఉపాధి హామీ పథకంపై సమీక్ష సమావేశం

సారంగాపూర్ ప్రభాత వార్త:



సారంగాపూర్ మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం ఇందిరమ్మ ఇండ్లు ఉపాధి హామీ పథకం పై ఎంపీడీఓ గంగాధర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశంలో ఎంపీఓ సలీం హౌసింగ్ ఏఈ వాసవి, ఏపీవో శ్రీలత టిఏ లు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు అంతకముందు రేచపల్లి గ్రామం లో ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ఇంది రమ్మ ఇండ్ల ను అనుసంధానం చేసే ప్రక్రియ ను తనిఖీ చేశారు ఇందిరమ్మ ఇళ్లను ను పరిశీలించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ గంగాధర్, ఎంపీవో సలీం, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్వాయి శ్రీ సీతారామ స్వామి దేవస్థానం నూతన కమిటీ నియమకం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని శ్రీ సీతా రామస్వామి దేవస్థానానికి నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొని నియ మించడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శ్రీ సీతారామ దేవస్థానం చైర్మన్ గా పంతుల లక్ష్మణ్ ,వైస్ చైర్మన్ గా జెట్టి రాజేశ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సభ్యులు మండ లంలో పురాతనమైన ఎంతో ప్రసిద్ధి చెందిన రామాలయాన్ని అభివృద్ధికి కృషి చేస్తామని భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కొల్వాయి గ్రామ ప్రజలు ఆలయ ప్రధాన పూజారి తాజా మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, గ్రామ యువత పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## కళలకు నెలవు

## సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కలం స్నేహం అనుబంధ సంస్థల వ్యవస్థాపకులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య ఆధ్వర్యంలో ఈ నెల 16 న జరగబోయే జగిత్యాల జిల్లా ఆత్మీయ సమ్మేళనానికి జగిత్యాల జిల్లా డిఎస్పి దురిశెటి రఘుచందర్ ని ముఖ్య అతిధిగా ఆహ్వానించడం జరి గింది. జగిత్యాల కమిటీ సభ్యులు జీ. రచన అధ్యక్షులు, మేడిపల్లి రాధా గౌం వాధ్యక్షులు, శ్రీలత సంయుక్త కార్య దర్శి బోనగిరి శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### సీనియర్ క్రికెట్ ప్లేయర్ హరి ప్రభాకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సీనియర్ క్రికెట్ ప్లేయర్ హరి ప్రభాకర్ పేర్కొన్నారుబ్లూమూన్ టీమ్ కెప్టెన్ సీనియర్ ప్లేయర్ హరి ప్రభాకర్ అధ్వర్యంలో గిరీష్ సింగ్ , చిన్న రాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఇ ఒక్క టోర్నమెంట్ 02 నవం బర్ నా ప్రారంభించారు . ఇందులో 40 జట్లు పాల్గొనగా, ఫైనల్లో ము త్యంపేట , కోరుట్ల టీమ్లు తలబడ్డాయి. కోరుట్ల జట్టు విజయం సాధించి, రన్నరప్గా ముత్యంపేట జట్టు నిలిచింది

## గ్రీవెన్స్? డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 14 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్

శంకరపట్నం, ప్రభాతవార్త: రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో మెలగాలి నేర ప్రవర్తన మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ రూరల్ సీఐ పులి వెంకట్ పేర్కొన్నారు. కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్‌కు సోమవారం పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ



సందర్భంగా సీఐ మాట్లాడారు రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ జీవన విధానంతో పాటు, ప్రస్తుత వారి కుటుంబం స్థితిగతులను గురించి అడిగి తెలుసుకుని, గతంలో పలు కేసుల్లో నిందితులుగా ఉన్న వారు నేర ప్రవృత్తిని వీడి మంచి ప్రవర్తనతో జీవించాలన్నారు. శాంతి భద్రతలకు ప్రజల స్వేచ్ఛ, హక్కులకు భంగం కలిగిస్తూ వారిపై దాడులకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. తీరు మారకపోతే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, షీటర్లపై పిడి యాక్ట్ పెట్టేందుకు సైతం వెనకాడమన్నారు. ప్రతి 6 నెలలకు ఒక్కసారి చెడు ప్రవర్తన కలిగిన వారిని బైన్డోవర్ చేయడం వలన వారిపై పోలీస్ నిఘా ఉంటుంది వారి కదలికలు మరియు ప్రవర్తన గురించిన విషయాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. బైండోవర్ కాలంలో ఏదైనా నేరం కు పాల్పడినట్లు అయితే జరిమానా తో పాటు గా జైలు శిక్ష పడుతుందని, ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలి, చట్టవిరుద్ధంగా పని చేసే వారి పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని, సమాజానికి హాని కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కట్కూరి శేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన పాటూరి సీడ్స్ కంపెనీ

### 75 లక్షలకు టోకరా వేసిన సీడ్ కంపెనీ సీడ్ కంపెనీ ముందే వంటావార్పు నిరసనల కార్యక్రమం

శంకరపట్నం, ప్రభాతవార్త: మండలంలోని కేశవపట్నం శివారులోని పాటూరు సీడ్ కంపెనీ యాజమాన్యం రైతుల నెత్తిన శఠగోపం పెట్టింది. దీనితో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో సోమవారం పాటూరు సీడ్ కంపెనీ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ క్రమంలో రైతులు సీడ్ కంపెనీ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీడ్ కంపెనీ ముందే వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. మూడు జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన రైతులు పెద్ద ఎత్తున సీడ్ కంపెనీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కంపెనీ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... జనగామ, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని వందమందికి పైగా రైతులు కంపెనీని నమ్ముకుని గత రబీ సీజన్లో 400 ఎకరాలలో సీడ్ వరి సాగు చేసినట్లు తెలిపారు. ధాన్యాన్ని తీసుకున్న సదరు యాజమాన్యం డబ్బులను ఇవ్వడంలో జాప్యం చేస్తుందని తమకు దాదాపు కంపెనీ నుండి 75 లక్షల రూపాయలు రావాల్సి ఉన్నట్లు తెలిపారు. నేటి వరకు పలుమార్లు వాయిదాలు వేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందని పాటూరి యాజమాన్యం అలసత్వంతో పెద్ద ఎత్తున డబ్బును నష్టపోయామని దీనితో గత్యంతరం లేని పరిస్థితుల్లో కంపెనీ ముందే బైఠాయించి వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులకు రావలసిన డబ్బులను చెల్లించిన తరువాతే కంపెనీ ముందు నుండి వెళ్ళిపోతామని తెలిపారు. సమాచారం తెలుసుకున్న స్థానిక ఎస్సై శేఖర్ రెడ్డి నిరసనలో తెలుపుతున్న రైతుల వద్దకు వచ్చి వివరాలు సేకరించినట్లు సమాచారం.





## రేణికుంట లో బీజేపీ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ....

తిమ్మాపూర్, ప్రభాత వార్త: మోదీ గిఫ్ట్ పేరిట జాతీయ బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులు, విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను సోమవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో




పాఠశాల సిబ్బంది పంపిణి చేసారు. రవాణా సౌకర్యాలు లేక పాఠశాల కు రానటువంటి విద్యార్థులకు సహాయం చేసే ఉద్దేశ్యం లో భాగంగా బండి సంజయ్ సైకిల్ లను ఉచితంగా ఇస్తున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. సైకిల్ లే కాకుండా పరీక్ష రుసుం కూడా కేంద్ర మంత్రే చెల్లిస్తున్నాడని తెలిపారు. 10 వ తరగతి లో అత్యధిక మార్కులు సంపాదించి కేంద్ర మంత్రికి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని సూచించారు. ఉచితంగా సైకిల్ లు అందించిన కేంద్ర మంత్రికి విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు తమ్మనివేణి రాజు యాదవ్, జిల్లా ఓబీసీ ఈసి సభ్యులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి, మండల నాయకులు జంగ సునీల్ రెడ్డి, కాల్వ శ్రీనివాస్, తమ్మనివేణి మహేష్, వర్ణ దేవేందర్ రెడ్డి, మారం శివ, రేగూరి సుగుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కమిటీ చైర్మన్ గోనెల కవిత, పాఠశాల సిబ్బంది, విధార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త: ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీలు పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే(స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ )డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో



కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 339 దరఖాస్తులు వచ్చాయి. అందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కుండరేశ నాగేంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన

శంకరపట్నం, ప్రభాతవార్త: మండల కేంద్రంలో కేశవపట్నం గ్రామంలో సోమవారం శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి దేవాలయ ప్రాంగణంలో శ్రీ కుండరేశ నాగేంద్ర స్వామి, నర్మద లింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టాపన చేశారు. కార్యక్రమంలో భాగంగా వేద పండితులు అర్చకులు పోలోజు సుమన్ శాస్త్రి, సహాయ పురోహితులు నూతి హర్షవర్ధనా చారి నర్సింగ్ రోజు లింగమూర్తి చారి దేవేంద్ర చారి పర్యవేక్షణలో మంత్రోచ్ఛరణలతో మధ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ, అభిషేకం, మహా మంగళ హారతి, ప్రత్యేక పూజా తంతు నిర్వహించారు. విగ్రహ దాతులైన ముత్తార గ్రామస్తులు ఆలయ



కమిటీ సభ్యులు కటికి రెడ్డి సురేష్ సుస్మిత శివలింగ దాతలు కటికి రెడ్డి శంకరయ్య విజయలక్ష్మి, గన్నారం తిరుపతి సరోజన కటిక రెడ్డి రామచంద్రయ్య, కటిక రెడ్డి రాజారాం మంద శ్రీకాంత్ భక్తులు నాయకులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## పుట్టిన రోజు కానుకగా నిత్యాన్నదానం..

### ఊటూర్ శివాలయంలో 60 రోజుల పాటు కొనసాగనుంది..

మానకొండూర్: ప్రభాతవార్త: మానకొండూర్ మండలం ఊటూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పుట్టినరోజు సందర్భంగా నిత్య అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడు. ఊటూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఎస్ఆర్టి సెక్యూరిటీ సర్వీసెస్ ఎండి పుట్ట రంగస్వామి సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా



అయ్యప్ప మాల స్వీకరించిన భక్తుల కోసం గ్రామంలోని శివాలయం వద్ద నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పుట్ట రంగస్వామి మాట్లాడుతూ.. ఈ అన్నదాన కార్యక్రమం అయ్యప్ప భక్తులు (స్వాములు)ఇరుముడి కట్టుకొని గ్రామాన్ని వదిలి వెళ్లే వరకు 60 రోజుల పాటు కొనసాగుతుందన్నారు. గ్రామానికి చెందిన స్వాములే కాకుండా ఇతర గ్రామాలలోని అయ్యప్ప స్వాములు ఇక్కడికి వచ్చి భిక్ష చేయవచ్చునని తెలిపారు. స్వాములకు భిక్షతోపాటు సాయంత్రం అల్పాహారం కూడా ఉంటుందన్నారు. మాల ధరించిన స్వాములే కాకుండా భిక్షాటన చేసుకునేవారు, నిరుపేదలు ఎవరైనా 60 రోజులపాటు సాగే నిత్య అన్నదాన కార్యక్రమంలో అన్న ప్రసాదాన్ని స్వీకరించాలని రంగస్వామి కోరారు.

## చిగురుమామిడి మండల నూతన కమిటీ ఎన్నిక

చిగురుమామిడి, ప్రభాత వార్త: చిగురుమామిడి మండలం, పాస్టర్ ప్రభుదాస్ సంఘం మండల సమావేశం సోమవారం రోజున నిర్వహించబడింది. ఈ సమావేశంలో పాత కమిటీని రద్దు చేసి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రెసిడెంట్ రేవ్ ఫాదర్ కే రాజు, వైస్ ప్రెసిడెంట్ బి ఇస్సాకు డికెన్ ఫాదర్, కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ పాస్టర్, జనరల్ సెక్రటరీ ఏ ఆదిత్య పాస్టర్, ట్రెజరర్ కె ఆశీర్వాదం పాస్టర్, గౌరవ అధ్యక్షులు ఏ శాంసన్ రాజు పాస్టర్, గౌరవ సలహాదారు బి ప్రభుదాస్ పాస్టర్ లను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమావేశంలో ఎస్ విజయ్ కుమార్ పాస్టర్, టి జీవరత్నం పాస్టర్, ఏ ఆదిత్య పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయంగా దిగజారిన ద్రోహులు సోను, సతీష్‌లు మావోయిస్టు పార్టీ పంథాను తప్పుపట్టే హక్కు వారికి లేదు..

## కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్.

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాజకీయంగా దిగజారిన ద్రోహులు సోను, సతీష్‌లకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) పంథాను తప్పుపట్టే హక్కు ఆ ద్రోహులకు లేదని, దీర్ఘకాలిక ప్రజాయుద్ధ పంథానే కొనసాగుతుందని భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ సోమవారం మీడియాకు పంపిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర కమిటీ సభ్యునిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా ఉన్న సోను ,దండకారణ్యం స్పెషల్ జోన్ కమిటీగా ఉన్న సతీష్‌లు అవకాశవాదంతో, విచ్ఛినకర వైఖరితో కొంతమంది క్యాడర్‌లను మోసగించి, వారి వెంట తీసుకుని వెళ్లి మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ ప్రభుత్వాలకు లొంగిపోవడాన్ని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ రాజకీయంగా దిగజారిన వారిద్దరు. మహారాష్ట్ర, చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ప్రభుత్వాలతో ఒప్పందం చేసుకుని పథకం ప్రకారం లొంగిపోయారని మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖలో పేర్కొన్నారు. మూడు నెలల క్రితం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ముందు సోను లొంగిపోయేందుకు తమతో సంప్రదించారని పత్రికముఖంగా ప్రకటించారని, సతీష్ పాత్రికేయుల ద్వారా చత్తీస్‌ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో సంప్రదింపులు జరిపారని, ఈ సంప్రదింపుల మేరకే కొద్ది కాలం క్రితమే ఈ ప్రాంతంలో ఆపరేషన్‌లను నిలిపివేస్తున్నట్లుగా గడ్చిరోలి జిల్లా పోలీస్ అధికారి బహిరంగంగా ప్రకటించారు. నారాయణపూర్ జిల్లా పోలీసు అధికారి ఆధేశాలు జారీ చేసారు. ఈ రెండు రాష్ట్రాలలో గడ్చిరోలి, బీజాపూర్, నారాయణపూర్ జిల్లాల సాయుధ బలగాలు వారికి రక్షణ కల్పించాయని కేంద్ర కమిటీ లేఖలో పేర్కొంది. రెండు రాష్ట్రాల సరిహద్దుల్లో ఇందిరావతి నది తీరంలో దాని సమీప ప్రాంతంలో అక్టోబర్ 13వ తేది నుండి 16వ తేదిన వీరు లొంగిపోయేవరకు పెద్ద ఎత్తున్న బలగాలను మోహరించాయి. వీరి లొంగుబాటును వీరి ఒప్పందం ప్రకారం సుగమనం చేసాయని లేఖలో తీవ్రంగా ఆరోపించారు. గడిచిన దశాబ్ధాల తమ రాజకీయ జీవితాన్ని వీరిద్దరు ఈ రకంగా వర్గ సమరస్య ధోరణితో రాజ్యంతో కుమ్మక్కై ముగించుకున్నారని లేఖలో పేర్కొన్నారు.

భారత రాజ్యానికి లొంగిపోయిన సోను, సతీష్ తమ రాజకీయ దిగజారుడు తనాన్ని కప్పి పుచ్చుకునేందుకు మావోయిస్టు పార్టీ పంథాను ఇప్పుడు తప్పు పడుతున్నారని ప్రస్తుత దేశ కాల పరిస్థితుల్లో వచ్చిన మార్పుల కారణంగా దీర్ఘ కాలిక ప్రజాయుద్ధ వ్యూహానికి కాలం చెల్లిందని, అందువల్ల సాయుధ పోరాటాన్ని తాత్కలికంగా విరమిస్తున్నామని బహరంగంగా ప్రజా పోరాటంలో పాలు పంచుకుంటామని వారు చెబుతుండడం వారి దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. మావోయిస్టు ప్రధాన కార్యదర్శి కామ్రెడ్ నంబాల కేశవరావు అమరుడు కావడానికి ముందు ఆయుదాలను విడిచిపెట్టి శాంతి చర్చలకు సిద్దంకావాలని, వారివురు చెబుతున్న విషయం సుద్దతప్పు అని సోను, సతీష్‌ల అవగాహనలో ఉన్న లోపాలను వివరిస్తూ అమరుడు కామ్రెడ్ నంబాల కేశవరావు అతనికి ఉత్తరాలు రాసడని అభయ్ లేఖలో వివరించారు. ఈ ఉత్తరాలలో ఆయుదాలను విడిచిపెట్టడం గురించి, పార్టీ ఆలోచించరాదని అలాంటి నిర్ణయం ఏదైన ఉంటే అది కేంద్ర కమిటీ మాత్రమే ఆలోచించవల్సిన విషయమని ఆయన వివరించారు. 2024 ఫిబ్రవరి, ఆగష్టులో రూపొందించిన ఎత్తుగడలను అమలు చేసేందుకు దృడంగా పూనుకోవాలని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎక్కడిక్కడ ఎత్తుగడలు చేపట్టాలని పార్టీ నిర్ణయించడం జరిగినట్లు ఆయన లేఖలో తెలిపారు. ఆయుదాలు విడిచిపెట్టి శాంతి చర్చలకు వెల్దామని కామ్రెడ్ నంబాల కేశవరావు అభిప్రాయం కాదని అభయ్ తన లేఖలో స్పష్టంగా వివరించారు. దేశంలో బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు రాజ్యం పీడిత వర్గాల పట్ల అంతులేని అన్యాయాలు, హత్యాచారాలు చేస్తున్నాయని, వీటిపట్ల ప్రజలలో తీవ్రమైన నిరసన ప్రతిఘటన కొనసాగుతున్నాయని ఎక్కడిక్కడ పోరాటాలు జరుగుతున్నాయని వీటిని సంఘటితం చేయడంలో పార్టీ వెనుక పడుతుందని కేంద్ర కమిటీ గుర్తించి అందుకు తగిన నిర్ణయాలు చేసిందని అభయ్ తన లేఖలో వివరించారు. ఈ నిర్ణయాలను అమలు చేయడంలో తీవ్రమైన సమస్యలు ఎదురయ్యాయని, లోపాలు జరిగాయని వీటిని అదిగమించడం అసాద్యం కాదు.. ప్రకృతిలో తుఫాన్‌లు, కరువులు, వ్యాదులలో మరణాలు ఉన్నట్లుగానే విప్లవంలో నిర్బందాలు, నష్టాలు ఉంటాయన్నారు. ఈ చారిత్రక, భౌతికవాద గతితార్పిక నియమాన్ని అర్ధం చేసుకున్నవారేవరు విప్లవం చేయలేమని, నిరాశకు గురికారని అభయ్ లేఖలో వివరించారు. రాజకీయ వెనుకబాటు తనం సైదాంతికక గందరగోళానికి గురైన వారు ప్రజల కోసం, అంతిమ విప్లవ లక్ష్యం సాదించేవరకు పోరాడాలనే దృడ దీక్షను కోల్పోతారని అభయ్ తన లేఖలో పేర్కొన్నారు. ప్రాణాలు అర్పించాలన్న అంకితభావంతో విప్లవంలోకి అడుగుపెట్టిన వారు చివరి వరకు కొనసాగలేకపోగ, విప్లవానికి ద్రోహం తలపెట్టాలని కుటిల బుద్దితో విప్లవ సిద్దాంతంపై, రాజకీయ పంథాపై పార్టీపై తప్పుడు మాటలు మాట్లాడుతారని అభయ్ వివరించారు. ప్రజలను, కేడర్‌లను గందరగోళానికి గురిచేస్తారని, పార్టీకి బహిష్కృతులై, ప్రజలకు దురమై ఎందుకు గొరగాకపోతారని కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ లేఖలో వివరించారు. ప్రజా వ్యతిరేకులుగా మారుతారని, తెలిసి తెలియకుండా తప్పుదోవ పట్టినవాళ్లు సరైన పద్దతిలో ఆలోచిస్తే తిరిగి విప్లవ పక్షం వస్తారన్నారు. వర్గ రాజకీయాలను గుర్తేరిగిన విప్లవ కేడర్‌లు, ప్రజలు ఎవ్వరు ఈ అవకాశవాదుల మూర్ఖపు మాటలు నమ్మరని అభయ్ తన లేఖలో స్పష్టం చేసారు.

దేశంలో పీడిత ప్రజలు సముహాలు, ప్రజాస్వామిక వాదులు ప్రగతి కాముకులు, పాత్రికేయులు, ప్రజలందరూ ఈ విషయాలను అర్ధం చేసుకుంటూ తమ వంతు కర్తవ్యంగా విప్లవంలో భాగస్వాములుగా కొనసాగుతారని భారత కమ్యూనిస్టు (మావోయిస్టు) పార్టీ ఆశిస్తుందన్నారు. దేశంలో వ్యవసాయ విప్లవం ద్వారా నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని పరిపూర్తి చేసి ప్రజల రాజ్యాధికారం సాదించి, సమాసమాజ స్థాపన దిశగా అంతిమంగా కమ్యూనిజం సాధించే దిశగా ప్రయాణం చేస్తూ ఉంటుందని ఈ సందర్బంగా మారోసారి మావోయిస్టు పార్టీ తెలియజేస్తుందని కేంద్ర మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి అభయ్ తన సుదీర్ఘ లేఖలో అనేక అంశాలను వివరించారు.

## హుజూరాబాద్‌లో ఎంఈవో కార్యాలయంలో డిప్యుటేషన్ ఉల్లంఘన ఆరోపణలు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మండల విద్యావనరుల కేంద్రం(ఎంఈవో కార్యాలయం) లో ఒక గణిత టీచర్ ను నియమ, నిబంధనలకు విరుద్ధంగా కంప్యూటర్ ఆపరేటర్ గా వ్యక్తిగత అవసరాలకు వాడుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనివల్ల విద్యార్థుల బోధన నష్టపోతుందని ఆందోళన వ్యక్తం అవుతోంది.

**కాట్రపల్లిలో మ్యాథ్స్ పోస్టు దగా...**

కాట్రపల్లి అప్పర్ ప్రైమరీ స్కూల్ లో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ టీచర్ ప్రసూతి సెలవులో ఉండటంతో, గత నెల రోజులుగా గణిత బోధన పూర్తిగా నిలిచిపోయింది. ప్రాథమిక స్థాయిలో పునాది పడాల్సిన గణితం సబ్జెక్టుకు గురువు లేకపోవడంతో ఆ పాఠశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. టీచర్ ను తాత్కాలికంగానైనా ఏర్పాటు చేయాలని స్కూల్ హెచ్ఎం, ఇతర ఉపాధ్యాయులు మొరపెట్టుకున్నా... ఎంఈవో శ్రీనివాస్ పట్టించుకోకపోవడం దారుణం. ప్రభుత్వం గణిత బోధన కోసం జీతం ఇస్తుంటే, ఆ ఉపాధ్యాయుడు తరగతి గదికి శాశ్వతంగా దూరమై ఆఫీస్ పనికి అంకితమయ్యాడు. రంగాపూర్ యూపీఎస్ కు చెందిన గణిత ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డి నిబంధనలకు విరుద్ధంగా హుజురాబాద్ ఎమ్మార్సీ కార్యాల యంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రంగాపూర్ యూపీఎస్‌లో విద్యార్థులు తక్కువగా ఉన్న కారణంగా మాథ్స్ టీచర్ గోపాల్ రెడ్డిని డిప్యుటేషన్ పై ఎంఈవో తన కార్యాలయంలో ఆపరేటర్ గా నియమించుకొన్నట్లు తెలుస్తోంది. ఆయన హాజరు కూడా ఓడి గా నమోదు కావడం లేదా జీతాల కోసం మాత్రమే స్కూల్ కు వెళ్లి సంతకాలు పెట్టడం ద్వారా హాజరు పట్టికలో మోసానికి పాల్పడుతున్నట్లు స్పష్టమవుతోంది.



**-- ఎంఈవో పై సామాజిక వర్గం దాడి ఆరోపణలు....**

ఎంఈవో శ్రీనివాస్ కావాలనే ఈ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నప్పటికీ, గోపాల్ రెడ్డిని తన వ్యక్తిగత సహాయకుడిలా మానిటరింగ్ విజిట్లు, ఇతర కార్యక్రమాలకు తిప్పుకుంటున్నారని, ఇది ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్లే జరుగుతోందని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి. గతంలో డిప్యుటేషన్ పై ఖాళీగా ఉన్న స్కూలుకు పంపాలని ఉపాధ్యాయ సంఘం ప్రశ్నించగా.. ఎంఈవో ఓ జీవోను చూపిస్తూ సమర్థించుకోవడంపై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. బోధన అత్యవసరమైన సబ్జెక్టు టీచర్ ను ఆపరేటర్ గా నియమించడం విద్యార్థులపై వివక్ష చూపడమేనని సంఘ నాయకులు అభిప్రాయపడుతున్నారు.

**నిబంధనల ఉల్లంఘనే.... జిల్లా విద్యాధికారి స్పష్టీకరణ...**

ఈ విషయంపై జిల్లా విద్యాధికారి శ్రీరామ్ మొండయ్యను వివరణ కోరగా, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల సేవలు కార్యాలయ అవసరాల కోసం వాడుకోవడానికి వీల్లేదని, యథావిధిగా పాఠశాల విధులను నిర్వహించవలసిందేనని స్పష్టం చేశారు.

**తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్...**

కాట్రపల్లి విద్యార్థులకు న్యాయం జరగాలంటే ఆఫీస్ ఆపరేటర్ గా పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయుడు గోపాల్ రెడ్డిని తక్షణమే ఖాళీగా ఉన్న కాట్రపల్లి యూపీఎస్ కు డిప్యుటేషన్ పై పంపాలని ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులను, మానవ వనరులను దుర్వినియోగం చేసిన ఎంఈవో శ్రీనివాస్ పై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హుజూరాబాద్ వార్త

## హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించిన కాకతీయ విద్యాసంస్థల అధినేత..

### సుధాకర్ రావు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా రెండు రోజుల క్రితం ఎన్నికైన జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది నూతల శ్రీనివాస్‌ను సోమవారం జమ్మికుంట కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిర్నేని సుదాకర్ రావు, శ్రీనివాస్‌కు పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించి ఆయనకు ఆశర్వచనాన్ని అందించారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయ వ్యవస్థపై రోజు రోజుకు మరింత గౌరవం పెరుగుతుందని, న్యాయవ్యవస్థలో అందరూ సమానులేనన్న అనేక సంఘటనలను న్యాయవ్యవస్థ ఋజువు చేస్తుందని రానున్న ముందు తరాలకు మరింత భవిష్యత్తును ఇస్తుందని సుదాకర్‌రావు ఆశాభావం వ్యక్తం చేసారు. బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన నూతల శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదువులు అలంకరించాలని, అదేవిధంగా భారత రాజ్యాంగంలో పొందుపర్చిన న్యాయాన్ని పేదల పక్షాపాతిగా ఉంటూ పేదల కోసం న్యాయ చేకూరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సుదాకర్ రావు విజ్ఞప్తి చేసారు. ప్రస్తుత కాలమాన పరిస్థితుల దృష్ట్యా తగు చట్టాలపై విస్తృతమైన అవగాహన, సమావేశాలను ఏర్పాటు చేసి న్యాయవ్యవస్థపై గ్రామీణ ప్రజల్లో మరింత చైతన్యం తెవాలని సుధాకర్‌రావు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విద్యాసంస్థల ప్రన్సిపల్ శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రెండవసారి జిల్లా కమిటి సభ్యునిగా పిల్లి రవి యాదవ్...

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన పిల్లి రవి యాదవ్ సోమవారం రెండవసారి సిఐటియు జిల్లా కమిటి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం, సోమవారం జరిగిన 11వ సిఐటియు మహాసభలో కరీంనగర్ జిల్లా కమిటి ఏకగ్రీవ ఎన్నిక జరగగా అందులో రవి యాదవ్ ను తిరిగి మహాసభ జిల్లా కమిటి ఎన్నుకొన్నట్లు ఆయన తెలిపారు.

## ప్రమాదవశాత్తు గీత కార్మికుడి మృతి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొని కొమురయ్య (55) అనే గీత కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం... వృత్తిలో గ్రామ శివారులో గల తాటి చెట్లు ఎక్కడానికి వెళ్లగా తాడి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు కలరు. కాగా సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాడు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు రాలేదని తెలిపారు.



## ప్రమాదవశాత్తు గీత కార్మికుడి మృతి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఎలబాక గ్రామానికి చెందిన నల్లగొని కొమురయ్య (55) అనే గీత కార్మికుడు సోమవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం... వృత్తిలో గ్రామ శివారులో గల తాటి చెట్లు ఎక్కడానికి వెళ్లగా తాడి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తూ పడి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమారుడు కలరు. కాగా సర్వాయి పాపన్న గీతా పారిశ్రామిక సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాడు. దీనిపై పోలీసులను వివరణ కోరగా ఫిర్యాదు రాలేదని తెలిపారు.

# నగర ఇన్‌ఛార్జి కమిషనర్, అధికారులపై కేసులు నమోదు చేయాలి

### హిందూ ఐక్య వేదిక సంఘాల నాయకుల డిమాండ్

గోదావరిఖని, ప్రభాతవార్త:

46 మైసమ్మ గుడుల విధ్వంసాన్ని చట్టవిరుద్ధంగా జరిపిన రామగుండం నగర ఇన్‌ఛార్జి కమిషనర్, సంబంధిత అధికారులపై విచారణ జరిపి కేసులు నమోదు చేయాలని హిందూ ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని వన్‌టౌన్, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్లలో హిందూ ఐక్య వేదిక నాయకులు కొండపర్తి సంజీవ్ కుమార్ పేరుపై సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హిందూ ఐక్య వేదిక నాయకులు సుల్వ లక్ష్మీనర్సయ్య, అంబటి నరేష్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు డైరెక్షన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2010లో ఇచ్చిన 262 జీవోలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ అధికారులు గుడులను కూల్చారని, పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ చేసి మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ అరుణ శ్రీ, ఈ విధ్వంసంలో పాల్గొన్న అధికారులపై కేసు నమోదు చేసి ప్రాసిక్యూషన్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ నాయకులు మెరుగు



హనుమంత్ గౌడ్, కోమల్ల మహేష్, కందుల సంధ్యారాణి, ముసుకుల భాస్కర్ రెడ్డి, యాదగిరి సత్తయ్య, కటుకు ప్రవీణ్, అయితే పవన్, గుండెబోయిన భూమయ్య, అపర్ణ, మిట్టపల్లి సతీష్, గాండ్ల ధర్మపురి, మచ్చ విశ్వాస్, రాకేష్, ఆకాష్ గౌడ్, రాజ్ కుమార్, శ్యామ్ పటేల్, వంగ రవి, బుంగ మహేష్, సాయి పవన్, వెంకటేష్, కాశిపేట సంతోష్ తదితరులున్నారు.

# అనుమతి లేని ల్యాబ్‌లు, అర్హత లేని ల్యాబ్ టెక్నీషియన్లు చర్యలు తీసుకోవాలి

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కొంటు సాగర్

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనుమతి లేని ల్యాబ్స్‌పైన, అర్హత లేని టెక్నీషియన్స్‌పైన వెంటనే డిఎంఅండ్‌హెచ్ఓ చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కొంటు సాగర్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు లేకుండా ప్రైవేట్ హాస్పటల్లో ఏదో ఒక మూలన రక్త, మూత్ర, ఇతర పరీక్షల పరికరాలను ఏర్పాటు చేసుకొని, అర్హత లేని టెక్నీషియన్స్‌తో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వేలల్లో పరీక్షల పేరుతో డబ్బులు



దండుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా ఈ పరీక్షలు చేసే వ్యక్తులకు కనీస విద్యా అర్హత ఎంఎల్‌టి గాని, డిఎంఎల్‌టి కానీ ఉండాలి, అలా అర్హత గల టెక్నీషియన్ ఎవ్వరు కూడా ల్యాబ్‌లలో పని చేయడం లేదని, హాస్పటల్ యాజమాన్యాలే తక్కువ జీతాలకు వారికి తెలిసిన వారిని బంధువులను, మిత్రులను టెక్నీషియన్స్‌గా పెట్టుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, ఇటువంటి హాస్పటల్ యాజమాన్యాలపై, సంబంధిత వ్యక్తులపై, టెక్నీషియన్స్‌పై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# హనుమంతునిపేటలో రైతులకు అవగాహన

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం హనుమంతునిపేట గ్రామంలోని రైతులకు సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నాణ్యమైన విత్తనంరైతుకు నేస్తం (క్యూఎస్ఐవి) అనే కార్యక్రమంలో భాగంగా రైతులకు గత ఖరీఫ్ సీజన్‌లో ఇచ్చిన నూతన వరి వంగడాలను సాగు చేసిన రైతుల పొలాలను కూనారం వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ చంద్ర సందర్శించారు. రైతు గన్నమనేని తిరుపతి రావు వ్యవసాయ క్షేత్రంలో రైతులకి, స్వయంగా వరి విత్తనోత్పత్తి, నాణ్యమైన విత్తనం ఎంపిక, చీడపీడలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారిని అలివేణి, ఎఇఓ ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

# ముర్మూర్ మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

సిఐటియు అనుబంధ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంతర్గాం మండలంలోని ముర్మూర్ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కీసరి తిరుపతి అధ్యక్షతన సోమవారం జరిగింది. సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి హాజరై మాట్లాడారు. కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్య సహాయం అందే విధంగా ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, ప్రతినెల ఏడో తారీకులోపు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు, వేతనం స్లిప్స్ ఇవ్వాలని, పీఎఫ్ డబ్బులు ప్రతినెల కార్మికుని ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఈ నెల 15, 16 తేదీల్లో జరుగనున్న సిఐటియు జిల్లా మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. మహాసభల విజయవంతం కోసం ఉద్యోగులు, కార్మికులు ఆర్థిక, హార్దిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో బి.వెంకటేష్, పి.నగేష్, ఎ.ఉదయ్, మల్లేష్, శంకర్, జగదీష్, సాగర్, హరీష్ తదితరులున్నారు.



# గుడుల కూల్చివేత ఘటనకు బాధ్యులైన నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలో సుమారు 46 మైసమ్మ గుళ్లను కూల్చివేసిన ఘటనకు బాధ్యులైన నగర ఇన్‌ఛార్జి కమిషనర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుళ్ల కూల్చివేతకు కారణమైన మున్సిపల్ అధికారులపైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీతోపాటు రామగుండం కమిషనరేట్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అధికారులు దొంగల్లాగా అర్ధరాత్రి హిందూ దేవాలయాలను ధ్వంసం చేయడం ఈ ప్రాంత ప్రజల మనోభావాలను అవమాన పరుస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. హిందూ దేవాలయాలపై దాడి అంటే కేవలం ఒక మతంపై దాడి కాదని, అది నమ్మకం, సంస్కృతిపై, సొంత చరిత్రపై దాడి చేయడమేనని, ఇలాంటి దాష్టిక చర్యలు చేసే వారిని చరిత్ర కూడా క్షమించబోదన్నారు. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, దీని వెనుక ఉన్న ముఖ్య ప్రజాప్రతినిధులు ఎవరైనా, అధికార్లులైన, స్థానిక నాయ కులైన, హిందూ దేవాలయాలను ధ్వంసం చేసిన వ్యక్తులు, యంత్రాలతో సహా వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మామిడికుంట శ్మశాన వాటిక అభివృద్ధి పరచాలి

### కలెక్టర్‌కు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని మామిడి కుంట శ్మశాన వాటికను అభివృద్ధి పరచాలని సుభాష్ నగర్, రంగంపల్లి, విష్ణుపూర్ కాలనీ, ఆదర్శ్ నగర్ ప్రాంతాలకు చెందిన నివాసితులు విజ్ఞప్తి చేశారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు వారు వినతి సమర్పించారు. జిల్లా కోర్టు వెనక మామిడికుంట కట్ట వద్ద ఉన్న సర్వే నంబర్ 271 స్థలాన్ని గత 100 సంవత్సరాలుగా తాము స్మశాన వాటికగా వినియోగిస్తున్నామని కలెక్టర్‌కు తెలిపారు. ఈ స్థలాన్ని రెవెన్యూ అధికారులు ధరణిలో కూడా స్మశాన వాటికగా మార్పు చేశారని, ఇది హిందూ స్మశాన వాటిక అని తెలిపారు. తాతల ముత్తాతల నుంచి స్మశాన వాటికగా వినియోగించుకుంటున్నామని, ఈ స్మశాన వాటిక స్థలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు.



# పెద్దపల్లి వార్త

## కలెక్టరేట్‌లో ప్రజావాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బి.వనాజా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్‌లో ఉంచకుండా పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవ

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేవునిపల్లి లక్ష్మీనరసింహ స్వామి జాతరలో సోమవారం సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పోలీసు శాఖ వారికి సహాయకరంగా ఉంటూ భక్తులను అప్రమత్తం చేయడం, క్యూలెన్లు నిర్వహించడం, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రక్షణ చర్యలతోపాటు పలు రకాల సేవలు అందించారు. నరసింహ స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు కూడా విద్యార్థుల సేవలు అభినందించారు. పెద్దపల్లి సిఐ కొండపాక ప్రవీణ్ కుమార్, బసంత నగర్ ఎస్ఐ శ్రీధర్, కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.సమద్, అధ్యాపకబృందం రాజు, ఆమని వాలంటీర్ల సేవలను కొనియాడారు.

## దేవునిపల్లి లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సతీమణి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో గల సుప్రసిద్ధమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం, జాతర మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సతీమణి పావని, కుమార్తె వైష్ణవి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దపల్లి ప్రజలందరినీ చల్లంగా చూడాలని వేడుకున్నారు. పెద్దపల్లిని మరింత అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

# వణుకు పుట్టిస్తున్న చలిపులి

**రాత్రి 7 నుండి ఉదయం 7 వరకు చలి తీవ్రత**
**ఆపై పొగ మంచు,,, ఉదయం 7 దాటినా తగ్గని పొగమంచు**
**హెడ్ లైట్లతోనే వాహనాల ప్రయాణాలు**
**మరింతగా పడిపోనున్న కనిష్ట ఉష్ణోగ్రతలు,,,,,,**
**ఇబ్బందులు పడుతున్న జనం**
**వయోవృద్ధులు ,వ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకుంటూనే మేలు**

**మల్యాల, ప్రభాత వార్త** నిన్న మొన్నటి వరకు తుఫాను గండంతో ఆకాల వర్షాలతోనే సతమతమైన జనం,,,,,,,ఇప్పుడేమో అకస్మాత్తుగా వాతావరణం మార్పులతో ఒకే సారి చలి పులి పంజా వెంటాడుతుంది,దీంతో ప్రజలు చలి తీవ్రత తో వణికి పోతున్నారు,గత మూడు రోజులుగా రాత్రి ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవడంతో, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 12 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండగా , రాబోయే రోజులు మరింత క్షీ ణించి చలి పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు, ఇప్పటికే చలి తీవ్రత పెరగడంతో ప్రజలు గజగజ లాడి పోతున్నారు,,, ఇక ప్రధాన రహదారుల్లో వెళ్లే వాహనదారులు ,భారీ వాహనాలు తెల్లవారు కుమ్మరిస్తున్న చలితో పాటుగా పొగ మంచు వల్ల ఉదయం 7 గంటలు దాటినా కూడా హెడ్లైట్లు వేసుకునే వాహనాలు నడుపుతున్నారు, మరోవైపు తెల్లవారు జామునుండే పల్లెల నుండి పట్టణాలకు వెళ్లే చిరు వ్యాపారులు, రైతులు కూరగాయలు అమ్మేవారు, మిల్క్, పేపర్ సప్లై, చేసేవారికి చలి తీవ్రత వల్ల నానా అవస్థలు పడుతున్నారు, ఇకపోతే పగలంతా పొడి వాతావరణం, సాయంత్రం 5 దాటితే ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి చేరుకుని మరింత చలి తీవ్రత పెరుగుతుంది, దీంతో పట్టణాలు గ్రామాల్లో రోడ్లపై టూ వీలర్స్ జనాల రాకపోకలు రద్దీ తగ్గిపోతుంది, ఇక రాత్రులు చలి మంటలు తీవ్ర రూపం దాల్చడంతో రాకపోకలు తగ్గి రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి, ఈసారి చలి తీవ్రత ఎక్కువగానే ఉంటుందని, దీని ప్రభావం చిన్నపిల్లలు ,వృద్ధులు ,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులపై ప్రభావం చూపుతోందని వైద్యులు పేర్కొంటున్నారు, చలి నుండి రక్షి ంచుకునేందుకు తగుజాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచిస్తున్నారు, అంతకాకుండా చలి ప్రభావం వల్ల వాహనాలు నడిపే వారికి కూడా నియంత్రణ శక్తి కోల్పోయిన అవకాశాలు ఎక్కువ ఉంటుందందున, ముఖ్యంగా టూ వీలర్ నడిపేవారు రాత్రి, తెల్లవారుజామున తగు జాగ్రత్తలతో నడపాలని, క్లచ్, బ్రేక్ ,ఎక్స లేటర్ పై దృష్టి సారించి నడపాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు,వణుకు పుట్టించే చలి సమయంలో వాహనాలు నడిపితే జ్ఞాపకశక్తి కోల్పోయి స్పర్శ లోపించి అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశాలు కూడా ఉన్నాయని వారు హెచ్చరిస్తున్నారు, రహదారులపై వెళ్లేవారు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటేనే మేలని వారు అంటున్నారు, రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగి ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉన్నందున, స్కూలుకు వెళ్లే విద్యార్థులు, వయోవృద్ధులు, వ్యాధిగ్రస్తులు సాధారణంగా చలికాలంలో చలి నుండి రక్షించే దుస్తులను ధరించి వెన్ను నుండి వణుకు పుట్టించే చలి నుండి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు వహించి చలి పులి నుండి రక్షించుకోవాల్సి న అవసరం ఉంది,

# చొప్పదండి వార్త

## మత్తు పదార్థాలపై అవగాహన కల్పించిన ఎస్సై నరేష్ రెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,**



మండలంలోని రుక్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మత్తు పదార్థాలపై ఎస్సై నరేష్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ మేరకు పాఠశాలలో కాన్సి యస్నెస్ క్లబ్ అవగాహన కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కాన్షియస్నేస్ క్లబ్ కార్యక్రమంలో భాగంగా పలు అంశములపై విద్యార్థులకు అవగాహన కల్పించారు మాదకద్రవ్యాల వినియోగం పై వివరిస్తూ గంజాయి మత్తుపదార్థాల వినియోగంపై వాటి వల్ల జరిగే నష్టాలపై సైబర్ క్రైమ్ నేరాలపై బాల్య వివాహాలు పోక్సో చట్టం తదితర అంశములపై అవగాహన కల్పించారు సమాజంలో జరుగుతున్న నేరాలపై వివరిస్తూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకోవాలని చెడు అలవాట్లకు లోన్ కావద్దని వివరించారు మంచి విద్యను అభ్యసిస్తూ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సమాజానికి గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు బట్టి చదువులు కాకుండా అవగాహనతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులు కోరారు అవకాశం ఉంటే పోలీస్ స్టేషన్ మున్సి పల్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం మండల రెవెన్యూ కార్యాలయం సందర్శించడానికి అవకాశం కల్పిస్తామని విద్యార్థులకు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్ రావు ఉపాధ్యాయులు కాన్షియస్నెస్ క్లబ్ ఇంచార్జ్ సముద్రాల అంజయ్య గట్టు శ్రీవాణి సంగనభట్ల సురేందర్ మాధవరపు శారద బండపల్లి మల్లికార్జున్ సుంకే ఉమాదేవి సిఆర్పి సురేందర్ విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలన్నదే ఆయన తపన

**విద్యార్థులకు పోషక విలువలు కలిగిన మిడ్ డే మీల్స్**
**కాలేజీ విద్యార్థులకు వెన్నంటి ఉంటున్న ప్రిన్సిపాల్ శివరామకృష్ణ**





**మల్యాల ప్రభాతవార్త** ఆయన ఆలోచన ప్రతి విద్యార్థి విద్యపై ఆసక్తి పెంచుకొని ఉత్తమ మార్కులు సాధించి, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చి, ఉన్నత స్థాయికి చేరి సమాజంలో గుర్తింపు వచ్చేలా ప్రయోజకులుగా మారాలన్నదే ఆ ప్రిన్సిపాల్ తపన,,!అది ప్రభుత్వ జూనియర్ కళాశాల అయినప్పటికీ ఎన్ని ఆటంకాలు ఎదురైనా,,,,,, ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ వాటిని ఎదుర్కొని విద్యార్థులను తన పిల్లలుగా భావించి నాణ్యత మైన విద్య తో పాటుగా వారి కష్టసుఖాలను కూడా గుర్తించి కడుపు ఎండకుండా ఆకలి తీర్చేందుకు తన ఆలోచన తోపదును పెట్టి ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థులు మధ్యాహ్నం పూట తినకుండా ఖాళీ కడుపుతో ఉండకుండా చూసుకుంటూ, మరోవైపు వారి విద్య ప్రగతి పట్ల ఎప్పటికప్పుడు ప్రత్యేక క్లాస్ లతో శ్రద్ధ వహిస్తున్న ప్రిన్సిపాల్ ఆయనే మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పలువురి ప్రశంసలు పొందుతున్నారు, వివరాలలోకి వెళితే, ముందే అరకొరల ప్రభుత్వ జూనియర్ కళాశాల, మరోవైపు కార్పొరేట్ కాలేజీలు, ఇటువంటి కష్ట కాలంలో కూడా మల్యాల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ అదరకుండా, బెదర కుండా తనదైన శైలిలో ప్రతి ఏటా కాలేజీలో విద్యార్థుల అడ్మిషన్ల ప్రక్రియ సక్సెస్ గా చేపడుతున్నారు, అంతేకాదు సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు అవసరమైతే తన పాకెట్ నుండి బస్ చా ర్జీ ల న ు భరించడమే కాకుండా కళాశాలకు వస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహకరమైన మధ్యాహ్న భోజనం కూడా ఏర్పాటు చేయడం విశేషం!!, ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ఎలాగైనా కాలేజీ పేరు ప్రఖ్యాతలు నిలబడాలని సంకల్పంతో విద్యార్థులను ప్రోత్సహిస్తూ, మరోవైపు ఉత్తమ మార్కులు సాధించే దిశగా విద్య బోధనతో పాటు వారికి కనీస అవసరాల కోసం ఏర్పాట్లు చేయడమే కాకుండా మధ్యాహ్న భోజనం అల్పాహారం వంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు, ప్రిన్సిపాల్ చేపడుతున్న స్వచ్ఛంద కార్యక్రమాలకు పలువురు దాతలు కూడా సహకరించుతున్నారు, కళాశాలకు కొంతమంది విద్యార్థులు ఎటువంటి లంచ్ బాక్సులు లేకనే రావడం వల్ల వారు మధ్యాహ్న సమయంలో తిండి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన ప్రిన్సిపాల్ గత సంవత్సరం మధ్యాహ్న భోజనం దాతల సహకారంతో చేపట్టగా, ఏర్పాట్లలో ఎంత ఖర్చైనా వెనుకాడకుండా తానే స్వయంగా ఈ కార్యక్రమాలను కొనసాగించుకుంటూ వస్తున్నారు, తాజాగా, సోమవారం విద్యార్థులకు బలమైన పోషకాహారం అందించేందుకు వీలుగా శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ముదినహళ్లి కర్ణాటక వారు తయారుచేసిన బియ్యం పప్పు తో కలిసి ప్రోటీన్లు ఎక్కువగా ఉండే ఖిరైస్ దాల్ ఖిఅనే ప్రత్యేకమైన బియ్యం ,పప్పుతో కూడిన ఆహార బ్యాగులను తెప్పించారు, దీనికి ముడి సరుకులను కూడా ప్రిన్సిపాల్ స్వయానా తెప్పించి మధ్యాహ్నం విద్యార్థులకు అందిస్తు న్నారు, ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మోతే శివరామకృష్ణ ఖిప్రబాత వార్త ఖితో మాట్లాడుతూ, కాలేజీలో చదివే విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి ఎదిగాలాన్న సంకల్పంతోనే ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు, మునుముందు చేపట్టే కార్యక్రమాలకు కూడా దాతలు సహకరించాలని ఆయన కోరారు,

## లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

**రాజి మార్గమే రాజమార్గం**
**ఈనెల 15 న లోక్ అదాలత్**
**ఎస్సై నరేష్ రెడ్డి**

**చొప్పదండి ప్రభాతవార్త,**



లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి కోర్టు తగాదాలు ఉన్నవారికి సూచించారు తగాదాలలో రాజీవ్ పడితేనే రాజ మార్గము ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 15న శనివారం లోకాదాలతో ఉన్నదని దీనిని వినియోగించుకొని కేసుల సత్వర పరిష్కారం కోసం ఇరువర్గాలు సహకరించుకోవాలని కోరారు కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం తో పాటు వ్యాయాప్ ప్రయాసలకు గురికావాల్సి వస్తుందని అన్నారు ఈ లోక అదాలతో క్రిమినల్ కాంపౌండ్ టేబుల్ సివిల్ తగాదాలు ఆస్తి విభజన కుటుంబ పరమైన విభేదాలు మోటార్ వాహన నిబంధన ఉల్లంఘన డ్రంక్ అండ్ డ్రైవ్ విద్యుత్ సౌర్యము బ్యాంకు రికవరీ చెక్ బౌన్స్ వాటి కేసులలో రాజీ పడవచ్చు అని సూచించారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు పోలీస్ సిబ్బంది కౌన్సి లింగ్ కూడా నిర్వహిస్తారని తెలిపారు ఇరు వర్గాలు సమయానముతో ఉండి సమస్య పరిష్కారానికి సహకరించుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేసుకోవాలని సూచించారు

## సి ఐ ఏ.ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రౌడీ సస్పెక్ట్ షీట్లకు కౌన్సిలింగ్

**గంగాధర,ప్రభాత వార్త:**

గంగాధర మండల పోలీస్ స్టేషన్ లో సోమవారం రోజున చొప్పదండి సీఐ ఏ ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్న రౌడీ షీటర్లలు మరియు సస్పెక్ట్ షీటర్ల కు కౌన్సి లింగ్ నిర్వ హించారు. ఈ సందర్భంగా సీఐ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట లు ఇటీవల కార్యకలాపాలను సమీక్షి ంచి భవిష్యత్తు లో ఎటువంటి నేరపూరిత కార్యక్రమం లో పాల్గొనరాదని కఠినంగా హెచ్చరించారు చట్టపరమైన మార్గంలో జీవించి సమాజంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు మీరు పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉన్నారని తిరిగి క్రైమ్ కార్యకలాపాలు పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని స్పష్టం చేశారు సమాజంలో మంచి పౌరులుగా మారి కుటుంబ సభ్యులమరియు గ్రామ అభివృద్ధికి దోహదపడాలని సీఐ ప్రదీప్ కుమార్ సూచించారు ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్సై బి వంశీకృష్ణ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# వేములవాడ వార్త

## రాజన్న భక్తుల ఇబ్బందులను అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు ?

### పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

వేములవాడ టౌన్, ప్రభాత వార్త



రాజన్న ఆలయంలో భక్తులకు అందించాల్సిన మొక్కులు, సేవలు, దర్శనాల విషయంలో దేవస్థానం అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ విమర్శించారు. సోమవారం స్థానిక పద్మశాలీ సంఘంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ భక్తులు ముందుగానే మొక్కులు పెట్టుకుని వస్తున్నా, టికెట్లు సరిపోవడం లేదని, జాగాలు అందుబాటులో లేవని చెప్పి భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇది రాజన్న భక్తుల మనోభావాలను లెక్కచేయకపోవడమని మండిపడ్డారు. ఇటీవల పత్రికల్లో, న్యూస్ ఛానెళ్లలో వచ్చిన కథనాలపై ఆలయ ఈఓ స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. దేవాలయ ప్రతిష్ఠను కాపాడాల్సిన అధికారులు ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారని, భక్తుల్లో అయోమయం పెరుగుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా కార్తీకమాసం సందర్భంగా కళ్యాణ మొక్కులు, కోడె మొక్కులు, లింగార్చన మొక్కులు పెట్టుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వస్తారని గుర్తుచేశారు. వారికి సరిపడా వసతులు, టికెట్ల వ్యవస్థ, క్రమబద్ధమైన దర్శనాల ఏర్పాట్లు దేవస్థానం తప్పనిసరిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. అభివృద్ధికి మేము అడ్డంకి కాదనీ, అభివృద్ధి పేరుతో భక్తులకు ఇబ్బందులు కలగకూడదనీ దేవస్థానం తీసుకున్న నిర్ణయాలపై అధికారులు బహిరంగంగా వివరణ ఇవ్వాలని శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రేగుల రాజకుమార్, వివేక్ రెడ్డి, నామాల శేఖర్, రేగుల శ్రీకాంత్, అన్నం నరసయ్య, డాక్టర్ వెంకన్న, సగ్గు రాహుల్, మామిండ్ల లక్ష్మీ  ్మరాజ్యం, బిల్లా కృష్ణ, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

### ఎస్ఐ శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



వాహనదారులు మద్యం సేవించి గాని, సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని రుద్రంగి ఎస్ఐ శ్రీనివాస అన్నారు. సోమ వారం రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఎస్ఐ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ నిర్వహించి మద్యంసేవించి, సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపిన వాహనదారులకు జరిమానాలతో పాటు కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్లో భాగంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుం దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడంద్వారానే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు నడపడం పోత్సహిస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. వాహనదారులు మద్యం సేవించి గాని, సరైన పత్రాలు లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు సూచించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ గంగారజం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలలో అందెశ్రీకి కొవ్వొత్తులతో నివాళి

చందుర్తి: అక్టోబర్ 10 ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో ప్రజా కవి అందెశ్రీ కి క్రొవ్వత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులురెండు నిమిషాలు మోనం పాటించారు ప్రధానో పాధ్యాయులు కట్కూరి ముఖేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడటానికి అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ జననీ జయ కేతనం గేయం గొప్ప నిదర్శనం అన్నారు. ఈ గేయంరాసిన అందెశ్రీ అకస్మాత్తుగా మృతి చెందడం బాదాకరమన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని అన్నారు. అందెశ్రీ పశువుల కాపరిగా, ఒక సామాన్య మేస్త్రి గా పని చేసిన వ్యక్తి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో గొప్ప పురస్కారాల పొందాడన్నారు. చదువు అనేది స్కూల్ పుస్తకాల్లో కాదు తాను జీవించే జీవన విధానం నేర్పిస్తుంది అని నిరూపించిన మహోన్నత వ్యక్తి మానవుడు ఎంత కాలం జీవించాడు అని కాదు ఎలా జీవించాడు అనేదే చివరికి మిగిలే కొలమానం అని నిరూపించి మాయమై పోతున్నాడమ్మ మనిషన్న వాడు మచ్చుకైనా లేదు చూడు మానవత్వం ఉన్న వాడు అని అంతరించి పోతున్న మానవ విలువలను సమాజానికి గుర్తుచేసి నిలువెత్తు మానవ విలువలకోసం జీవించి, తన జీవితంతో సమాజానికి, మానవ సంబంధాలకు ఒక హెచ్చరిక చేసి చిరకాలం నిలిచిపోయే తన వంతు పాత్ర పోషించడన్నారు. మన జీవితం లో మర్చిపోలేని చెరపలేని గొప్ప స్మృతిని నిలిపి వెళ్ళిపోయిన అందెశ్రీ కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మా, వంగ మాదవి విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయవాదిగా ప్రమాణ స్వీకారం చేసిన రవితేజ

చందుర్తి అక్టోబర్ 10 ప్రభాతవార్త



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన లింగంపల్లి రవితేజ న్యాయవాదిగా తెలంగాణ హైకోర్టులో సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. బి ఎ.ఎల్ ఎల్ బి పట్టభ ద్రులైన రవితేజ ఉస్మానియా యూని వర్సిటీ పీజీ కాలేజ్ ఆఫ్ లా నుండి విద్య నభ్యసించారు. విద్యార్థి దశలోనే మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన ఆయన అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది రవితేజ మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడటం తన జీవిత ధ్యేయం అని సామాజిక న్యాయం, మానవ హక్కులు, పౌర స్వేచ్ఛల పరిరక్షణ కోసం తన సేవలను అంకితం చేస్తానని అన్నారు. రాజ్యాంగం భారత ప్రజల ప్రాణాధారం అని దాని ఆత్మను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని రాజ్యాంగ స్ఫూర్తిని రక్షించేందుకు, ప్రజల హక్కుల కోసం నిబద్ధతతో పనిచే స్తానని అన్నారు. యువత రాజ్యాంగ విలువలను అర్థం చేసుకుని సమా జంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛలను కాపాడే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కుమార్ కు ,ప్రిన్సిపాల్ అపర్ణ కు కృతజ్ఞతలు తెలిపారు.

## టిఎస్ యుటిఎఫ్ మండలా ధ్యక్షుడుగా సంతోష్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర యునై టెడ్ టీచర్స్ ఫె డరేషన్ మండలా ధ్యక్షుడుగా గాలిపెల్లి సంతోష్ (నిమ్మ పల్లి) ఏకగ్రీవంగా ఎన్నికై య్యారు. సోమ వారం మండలంలోని జెడ్పిహెచ్ ఎస్ ధర్మారం పాఠశాల ఆవరణలో మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా కాశెట్టి యుగంధర్ (ధర్మారం), ఉపాధ్యక్షులుగా ఇప్పలపల్లి శ్రీనివాస్, కట్టా రాజమణి, కోశాధికారిగా తొర్తి శ్యామ్, కార్యదర్శులుగా దండేపల్లి రాజేందర్, వంగరి లక్ష్మీ  ్మ ప్రసాద్, మాడుగుల రేణుక, పుట్ట ప్రవళిక, మ్యాక బాల త్రిపుర సుందరి, ఆడిట్ కమిటీ సభ్యులు వడ్డేపల్లి మాధవిలు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లను వెంటనే విడుదల చేయాలని, పి ఆర్సీ ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు గుండమనేని మహేందర్ రావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. అనంతరం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## కోనరావుపేట రైతులకు జర్మనీ అహ్వానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





మండలంలోని మామిడిపల్లి రైతు సొసైటీ రైతులు మోకిడె శ్రీనివాస్, కాటిపల్లి వేణుగోపాల్ రెడ్డి, నాగారం గ్రామానికి చెందిన దుంపేట నాగరాజులను జర్మనీ ఆహ్వానం పలికింది. జర్మనీకి చెందిన ప్రాన్సర్ సంస్థ నిర్వహిస్తున్న వ్యవసాయ సదస్సుకు ఈ రైతులు ఎంపిక కాగా సోమవారం తరలివెళ్లారు. ఇక్షా ప్రాజెక్ట్ ఇండియాలో భాగంగా నూతన టెక్నాలజీతో వ్యవసాయం చేయడంతో పాటు తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించే విధంగా వెతుకువలపై అవగాహన రావడానికై ఆహ్వానం అందింది. దీంతో రైతులకు అరుదైన అవకాశం కల్పించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థులు ఆలోచన శక్తిని పెంపొందించుకోవాలి

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

విద్యార్థులు విద్యతో పాటు వినూత్న ఆలోచన శక్తిని పెంపొందిం చుకోవాలని మార్గదర్శి విద్యానికేతన్ కరస్పాండెంట్ చిరంజీవి సూచించారు. సోమవారం మండలంలోని కొలనూర్ గ్రామం మార్గదర్శి విద్యా నికేతన్ పాఠశాలలో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యంతో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తయారు చేసిన లెర్నింగ్ మోడల్స్ తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వాసం సునీత, అకడమిక్ అడ్వైసర్ అరుణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



## పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్ల పెల్లి చెర్లపల్లి గ్రామాల్లో సోమవారం రోజున 65 తెల్ల జాతి పశువులకు 78 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి ప్రాణాంతకమైందని ఇది వైరస్ వ్యాధి సూక్ష్మ్తి సూక్ష్మజీవుల వలన పశువులకు ప్రబలి అధిక జ్వరము నోటిలో పొక్కులు పొడవడం సొంగ కారటం మేతమేయలేని లేని స్థితిలో ఉండి పశువులు చనిపోయే ప్రమాదంలో ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు ఇప్పించుకొని పశువులను కాపాడాలని రైతులకు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జ్యోతి విశాల్ నరేష్ ఆఫీస్ సబార్డినేట్స్ అనిత రాజు వెంకటమ్మ గంగయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రైతు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం
### వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను
### ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అద్వర్యంలో మంథని మండలం కన్నాల, ఖానాపూర్, గోపాల్ పూర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసి చైర్మన్ కుడుదుల వెంకన్న, గుంజపడుగు, నాగారం, గద్దలపల్లి, బిట్టుపల్లి, చిన్న ఓదాల, విలోచవరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు వరి ధాన్యాన్ని ఆర బెట్టుకోవడానికి మంథని ఏఎంసిలో రైతుల సౌకర్యార్థం రూ.28లక్షల వ్యయంతో 2 ప్యాడి డ్రై మిషన్స్ అందుబాటులోకి తీసుకువచ్చామని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ఐటి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జిల్లా యంత్రాగాన్ని ఆదేశ్నిచారని అన్నారు. దేశంలో రాష్ట్రంలో గొప్ప నాయకులలో మంత్రి శ్రీధర్ బాబు ఒకరని అన్నారు. శ్రీదర్ బాబు డిల్లిలో ఉన్నా, హైదారాబాద్ లో ఉన్నా మంథని ప్రాంత రైతులు, ప్రజల అవసరాలను తీర్చడంలో ముందున్నారని, ఏ గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆ గ్రామం లో జరుగుతుందని అన్నారు. వేర్వేరు గా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాబు,



రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దాసరి లక్ష్మి క్రమొండయ్య, ఉడుత మాధవి పర్వతాలు యాదవ్, దేవళ్ల విజయ్ కుమార్, ఏఎంసి ఉపాధ్యక్షుడు ముస్కుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లు ఊధరి శంకర్, మాజీ ఎంపిపి కొండ శంకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, నాయకులు బూడిద శంకర్, బూడిద మల్లేష్, ఊధరి శంకర్, చంద్రు రాజమల్లు, నాగుల రాజయ్య, సేమంతుల ఓదెలు, దొరగొర్ల శ్రీనివాస్, ఆరెల్లి కిరణ్ గౌడ్,సాదుల శ్రీకాంత్, ఇందారపు అనిల్, సదయ్య, బొల్లి శంకర్ ఉదరి లచ్చన్న, అక్కపాక సది, పోగుల మహేందర్,ఎరుకల ప్రవీణ్, పెంటరి రాజు, పొయిల రాజయ్య, బాస అశోక్, ముస్కుల రమేష్ రెడ్డి, గుడిసె గట్టయ్య, పుల్లె రవి, పెరటి పాపిరెడ్డి, పొయిల శేఖర్, గుడిసె రాజయ్య, మద్దెల చంటయ్య, కోరవేన రవి, రోడ్ద రాజేశ్వర్ రావు, రాగం శ్రీనివాస్, కోరవేన మధుకర్, సుంకరి మల్లికార్జున్, మోతుకు బాపు, కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు, రైతులు, హమలిలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
### ఎఎంసి చెర్మన్ వైనాల రాజు

**ముత్తారం, ప్రభాతవార్త:**

రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని, చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కమాన్‌పూర్ ఎఎంసి ౹చెర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం ముత్తారం మండలంలోని మచ్చుపేట, మైదంబండ, కేశనపల్లి, ముత్తారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి, హరిపురం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఉండేందుకు మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక దృష్టి సారించి మండలంలో కొనుగోలు కేంద్రాలను సకాలంలో ఏర్పాటు చేయించారని అన్నారు. ప్రతి రైతుకు కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఆందోళన పడాల్సి అవసరం లేదని, ప్రతి గింజను మద్ధతు ధరపై ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత భారత దేశంలో తెలంగాణకే



దక్కిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తరుగు పేరుతో క్వింటాల్‌కు 5 నుంచి 10 కిలోల వరకు కోత విధిస్తూ రైతులకు న్యాయం చేసిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్న నేరుగా తమకు గానీ, ఎఎంసి ౹డెరెక్టర్లకు గానీ సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ౹చెర్మన్ మద్దెల రాజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా, మాజీ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు, గోవిందుల పద్మ ఆనంద్, మార్కెట్ కమిటీ ౹డెరెక్టర్లు బొలినేని బుచ్చం రావు, జాగిరి సమ్మయ్య, ఆరెల్లి శ్రీనివాస్, సిగ్గం మురళీకృష్ణ, గుగులోతు ప్రవీణ్ నాయక్, ఎఈఓ హారిక, సిసిలు తిరుపతి, ఎల్లమ్మ, కవిత, రాధికతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు, హమాలీ పాల్గొన్నారు.

## ముత్తారం మండల ప్రజా పరిషత్ సూపరింటెండెంట్‌గా ఎండి.సాదిక్

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్‌గా ఎండి.సాదిక్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. సుల్తానాబాద్ మండలం నుంచి ఆయన ఇక్కడకు పదోన్నతిపై వచ్చారు. ఇక్కడ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించిన రామకృష్ణ రామగిరి మండలానికి సీనియర్ అసిస్టెంట్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఎండి.సాదిక్ సూపరింటెండెంట్‌గా రాగా, ఎంపిడిఓ సురేష్ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కొలనూరులో అందెశ్రీకి ఘన నివాళులు

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని కొలనూరు రైల్వేగేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకార్ల ఫోరమ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న సందర్భంలో జయ జయహే తెలంగాణ గీతం రచించి తెలంగాణ ప్రజల అభినందనలు పొందిన గొప్ప వ్యక్తి, అందే శ్రీ ని గత ప్రభుత్వం గుర్తించలేదు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆ గీతాన్ని రాస్టియ గీతాంగా ప్రకటించాడు వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకున్నాడు సోమవారం తెల్లవారుజామున ఆయన మరణించాడు అయన ఆత్మకు శాంతి కలగాలని అయన ఫొటోకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో కందుల అశోక్ పటేల్, గాజుల శివశంకర్, సాతురి రాజేశం, కర్రే లక్ష్మారెడ్డి, కర్కా మోహన్ రెడ్డి, మేరె శంకరయ్య, శీలం మల్లారెడ్డి, కొంగరి శంకరయ్య, కర్రే ప్రభాకర్ రెడ్డి, సాధాకర్ రెడ్డి, గుండేటి సారయ్య తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు

### అర్హులను గుర్తించి ఇవ్వకపోతే ధర్నా చేపడుతాం
### మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్

**ముత్తారం, ప్రభాతవార్త:**



ముత్తారం మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్ ఆరోపించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై తిరిగి విచారణ జరపాలని ముత్తారం ఎంపిడిఓ సురేష్‌కు సోమవారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కండువా మెడలో ఉంటేనే సంక్షేమ పథకాలకు అర్హులన్నట్లుగా మంత్రి శ్రీధర్‌బాబు వ్యవహారం ఉందన్నారు. మండలంలోని పోతారం కాంగ్రెస్ కార్యకర్తలకే ఇండ్లు కేటాయించారని తెలిపారు. దీనిపై ఇప్పటికే కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసి తిరిగి విచారణ జరిపించాలని కోరామని తెలిపారు. ఈ విషయంలో ఎంపిడిఓ స్పందించి తిరిగి విచారణ చేపట్టి అర్హులకు ఇండ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. లేకపోతే మండలంలోని అర్హులైన లబ్ధిదారులతో కలిసి ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేపడుతామన్నారు.

## రాష్ట్ర రచయిత అందెశ్రీకి ఘన నివాళులు

**ఓదెల, ప్రభాతవార్త:**




ఓదెల మండల కేంద్రంలో సోమవారం గవర్నర్ అవార్డు గ్రహీత, యువ కవి బ్రా హ్మాండ్లపల్లి రవీంద్ర చారి ఆధ్వర్యంలో స్వామి దుకాణం సెంటర్ మెడికల్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర గీత రచయిత,ప్రముఖ కవి అందెశ్రీ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ అంద శ్రీ కేవలం గీత రచయిత మాత్రమే కాదు తెలంగాణ సాహిత్య పుటల్లో చిరస్థాయిగా నిలిచే సృజనకర్త ఆయన పాటల్లో తెలంగాణ నేల వాసన, పల్లె హృదయం, మన సాంస్కృతిక వైభవం ప్రతిఫలించాయి. తెలంగాణా వేడుక, జయ జయ తెలంగాణా వంటి గీతాలు ఆయన సృజన శక్తికి ప్రతీకలు. ఆయన గళం మాయమైనా, గీతాలు చిరస్మరణీయంగా మారాయి" అన్నారు.ఇలాంటి మహానుభావులు పుట్టడం మన అదృష్టం ఆయన గీతాల ద్వారా తెలంగాణకు గౌరవం, సాహిత్యానికి మాధుర్యం, కవులకు ప్రేరణ లభించింది. యువత ఆయన ఆలోచనలను, సృజనాత్మకతను అనుసరించి ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు సృష్టి ఉన్నంత వరకు కవిత్వం రూపంలో బ్రతికే ఉంటాడు కవి అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం రాజేంద్రప్రసాద్ బూర రామచంద్రం, కొంపెల్లి అవినాష్, యువత తదితరులు ఉన్నారు.

## జన కవి అందెశ్రీ హఠాన్మరణం పట్ల తీవ్రవిచారం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జన కవి, ప్రజా వాగ్గేయకార్కుడెన అందెశ్రీ హఠాన్మరణం పట్ల సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తీవ్రవిచారం వ్యక్తం చేశారు. అందెశ్రీ అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతి తెలిపారు.

## అందెశ్రీకి కొవ్వొత్తులతో నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :

ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ సోమవారం అకాల మరణం చెందటంతో సామాజిక కార్యకర్త డా"తాడురి వంశీకృష్ణ ఆద్వర్యం లో గొల్లపెల్లి మండల కేంద్రంలో సాయంత్రం కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవి ,రచయిత చెన్నాడి వెంకటరమణరావు మాట్లాడుతూ ఆయన మృతి తెలంగాణకు తీరని లోటని ఆయన రచించిన తెలంగాణ గీతం జయహే జయహే తెలంగాణ తెలంగాణ రాకముందే ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీతాన్ని రాష్ట్ర గీతం గా గుర్తించిందని తెలంగాణ ఉద్యమం, సాంస్కృతిక పోరాటంలో ఆయన పోషించిన పాత్రను మరువలేమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ



కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, తాడూరి సత్యనారాయణ ,చౌటపల్లి తిరుపతి, కచ్చు కొమురయ్య, భలభక్తుల కిషన్, మారంపెల్లి బాబు, నరసాపురం రవీందర్, పుప్పాల మహిపాల్ , చెవులమద్ది విక్రమ్ కోదాడి శ్రీనివాస్, తూర్పాటి అంజి, గోవిందుల జలపతి, ఎనగందుల లచ్చన్న, నరసయ్య, పెనాల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## యాదవులకు సముచిత స్థానానికి కృషి

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జనాభా దామాషా ప్రకారం యాదవుల హక్కులు సాధించుకునేందుకు ఉద్యమిస్తామని యాదవ సంఘం జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు ఘనవేణి మల్లేష్ యాదవ్ అన్నారు. మండలంలోని మల్లన్న పేటలో యాదవ సంఘం సభ్యులు సమావేశాన్ని సంఘ భవనంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మల్లేష్ యాదవ్, మోత్కు మహేష్ యాదవ్, జంగ జలంధర్ యాదవ్, లాలిచావుల రామ్ చరణ్ యాదవ్ హాజరయ్యారు. సంఘ సభ్యులతో సమావేశమయ్యారు సంఘాన్ని బలోపేత చేయడం యాదవుల సమస్యల పరిష్కారం జనాభా దామాషా ప్రకారం యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన గురించి పోరాడుతామని మల్లేష్ యాదవ్ అన్నారు. అనంతరం యాదవ సంఘం సభ్యులకు సభ్యత్వాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ సభ్యులు అదరవేని మల్లయ్య, మోతుకు మల్లయ్య, మోతుకు రమేష్ కుడుకల గంగారాం, మానుక కొమురెల్లి, లంబ లస్మయ్య, గంగన్న, గంగారాం, రాజు సంఘ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ హెచ్ గార్డెన్ లో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కరీంనగర్ లోని రేకుర్తి ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఇట్టి వైద్య శిబిరంలో ఆస్పత్రి వైద్యులు మడేకర్ భాస్కర్ సుమారు 100మంది రోగులను పరీక్షించి తగు సూచనలు అందించారు. వీరిలో 47 మంది రోగులకు మోతే బిందువు సమస్య ఉండడంతో శస్త్ర చికిత్సకోసం ఉచితంగా బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి ఆసుపత్రికి తరలించారు. వీరికి మంగళవారం ఉచితంగా శస్త్ర చికిత్స నిర్వహించి, తిరిగి బుధవారం ధర్మపురికి తీసుకువస్తామని లయన్స్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, జక్కు రవీందర్, ఇందారపు రామకృష్ణ, ఒజ్జల మోహన్, రంగ హరినాథ్, కట్ట శ్రీహరి, రాపర్తి నరసయ్య, కొండ వినయ్, అప్పాల రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న యువకుడిని పట్టుకున్న పోలీసులు

ధర్మపురి, ప్రభాతవార్త



ధర్మపురి మండలం, రాయపట్నం గ్రామం మీదుగా ద్విచక్ర వాహనంపై గంజాయిని తరలిస్తున్న మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ యువకుడిని సోమవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది రాయపట్నం శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా, మంచిర్యాల జిల్లా కేంద్రానికి చెందిన తగరపు రాజు అనే యువకుడు స్కూటీపై వెళ్తూ, అనుమానాస్పదంగా కనిపించడంతో సదరు యువకుడి వాహనాన్ని తనిఖీ చేశారు. అందులో 130 గ్రాముల గంజాయి లభించిందని ఎస్ఐ తెలిపారు. గంజాయిని స్వాధీన పరుచుకుని, రాజు పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలను సరఫరా చేసిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## లెక్చరర్ వేధింపులతో యువకుని ఆత్మహత్య

మానకొండూర్: ప్రభాతవార్త:



చేయని నేరాన్ని తనపై మోపి, తనను వేధింపులకు గురి చేస్తూ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించి చితక బాదారని, మనస్థాపానికి గురైన ఓ యువకుడు కూల్ డ్రింక్‌లో ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు షెల్ఫీ వీడియో తీసుకుని ఎలుకల మందు తాగాడు. మృతుని బంధువులు, గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. మానకొండూర్ మండలం వెల్ది గ్రామానికి చెందిన ఇల్లందుల కిషోర్(24)అనే యువకుని తండ్రి ఉపాధి నిమిత్తం గతంలో ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరుకు వలస వెళ్ళాడు. లక్ష్మయ్య దంపతులకు కిషోర్, వెంకటలక్ష్మి జన్మించారు. మృతుడు కిషోర్ తన తల్లితో కలిసి అమ్మమ్మ గ్రామమైన ఆంధ్రప్రదేశ్ లోని ఏలూరు జిల్లా లింగపాలెం మండలంలోని తిమ్మక్కపాలెం (బుల్లవారి పాలెం)లో జీవిస్తున్నారు. వారం రోజుల క్రితం ఏలూరులోని ఓ ప్రైవేట్ కాలేజీలో పని చేస్తున్న సర్వేష్ అనే లెక్చరర్ కిషోర్ పై దొంగతనం మోపి డబ్బులు ఇవ్వాలంటూ వేధింపులకు గురి చేస్తున్నాడు. అంతే కాకుండా ఇష్టం వచ్చినట్లు చితకబాది పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించినట్లు కిషోర్ ఆరోపంచారు. లెక్చరర్ వేధింపు గురించి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. దీంతో మనస్థాపానికి గురైన కిషోర్ కూల్ డ్రింక్స్ లో ఎలకల మందు కలుపుకొని తాగి అపస్మారకస్థితికి చేరుకోగా, స్థానికులు చికిత్స నిమిత్తం విజయవాడలోని ఆసుపత్రికి తరలించారు. 4 రోజులపాటు చికిత్స పొంది ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. తన మృతికి కారణమైన ప్రైవేట్ లెక్చరర్ పై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని మృతుడు కిషోర్ సెల్ఫీ వీడియోలో అధికారులను కోరాడు. కిషోర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు విజయవాడ నుండి మృతదేహాన్ని స్వగ్రామం వెల్ది తీసుకువచ్చి సోమవారం అంత్రక్రియలు నిర్వహించారు. కిషోర్ కబడ్డీ క్రీడలో రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నట్లు బంధువులు తెలిపారు. మృతుని తండ్రి లక్ష్మయ్య గతంలోనే అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు జిల్లా, ధర్మాజి గూడెం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

నంచర్ల ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు. మండలంలోని తిరుమలాపూర్ పిడి, రంగదామునపల్లి, లక్ష్మీపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిదాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక రైతులు నాయకులతో కలిసి మార్కెట్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు



కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని దళారులకు అన్ని మోసపోవద్దని సూచిం చారు. ఈ కార్యక్రమంలో కాస గంగాధర్, గాదె ఆంజనేయులు, మస్కం ఆంజనేయులు, ఉస్కమల్ల సత్యం, చిత్తారి లచ్చిరెడ్డి, పబ్బ లక్ష్మణ్, ప్రభాకర్, అల్లూరి సత్యనారాయణ రెడ్డి, జెల్ల అనిల్ యాదవ్, గుర్రం మల్లారెడ్డి, గుంటుకుల మనోహర్, ముస్కు రాజిరెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి ,పెద్దూరి శంకరయ్య, గడప రవి ఫ్యాక్స్ సిబ్బంది రాజశేఖర్, రవీందర్, రఘు




## రచయిత, కవి అందెశ్రీ అకాల మరణం బాధాకరం

### రచయిత,కవి చెన్నాడి వెంకటరమణారావు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రచయిత, కవి అందెశ్రీ మరణ వార్త ఎంతో బాధించిందని అకాల మరణానికి చింతిస్తున్నానని రచయిత ,కవి చెన్నాడి వెంకటరమణారావు అన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు తెలంగాణ ఉద్యమంలో 2003లో కరీంనగర్ తెలంగాణ సభలో పరిచయమైన ఆయనతో సాన్నిహిత్యం పెరిగిందని నేను రచించిన పుస్తక ఆవిష్కరణకు 2005లో గొల్లపల్లికి విచ్చేసారని అలాగే రెండవసారి 2022 లో గాయం గాయమైన వేళ పుస్తకావిష్కరణ చేశారన్నారు. అనంతరం ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికి కళ్ళ ముందు కదలాడుతుందని ఆయనతో ఉన్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తెలంగాణ వాగ్గేయ కారులలో తను ఒకడై ఎన్నో పాటలకు ప్రాణం పోశారని జయ జయహే తెలంగాణ రాష్ట్ర గీతం రాష్ట్రం సిద్ధించకముందు నుండే ప్రజలు ఆగీతాన్ని తమ సొంతం చేసుకోవటం తనకు ఇచ్చిన అపూర్వమైన గౌరవం అన్నారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానన్నారు.

## నృసింహాలయంలో భక్తుల రద్దీ

ధర్మపురి, ప్రభాతవార్త.



కార్తీక మాసం, సోమవారం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానానికి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ఉదయం వేళలో వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి వచ్చిన భక్తులు గోదావరి స్నానాలు ఆచరించిన అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం తో పాటు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేలాదిమంది భక్తులు తరలి రావడంతో దేవాలయమంతా భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్ల ద్వారా వెళ్లిన భక్తులు లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకుని తమ మొక్కలు చెల్లించుకున్నారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

పెగడపల్లి, ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ సిబ్బందికి సూచించారు. మండలంలోని మద్దులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాములుగౌడ్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలలో హమాలీలను పెంచి జాప్యం లేకుండా తూకం వేసి త్వరగా కొనుగోలు పూర్తి అయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. అలాగే వర్షాలకు తడిసి రంగు మారిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే సేకరిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, చెట్ల కిషన్ ,లింగంపల్లి మహేష్, అడుప తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్మ బలరాంరెడ్డి, దీకొండ తిరుపతి, బొడ్డు రమేష్, సౌమ్య నాయక్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# రైతులు నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లైనాలేదు

ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదు

**బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

అకాల వర్షాలతో పంటలు పాడవుతూ రైతులు నష్టపోతున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలోని హనుమాన్ నగర్‌లో గల ఆయన క్యాంప్ కార్యాలయంలో సోమవారం మాట్లాడారు. రైతులు నష్టపోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. అకాల వర్షాలకు లక్షలాది మంది రైతులు నష్టపోయారని, ఇలాంటి పరిస్థితి వస్తుందనే కొనుగోలు ప్రక్రియను మొదలుపెట్టి, వేగవంతం చేయాలని బిజెపి అనేక మార్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికిందని తెలిపారు. అయినా పట్టించుకోకపోడంతోనే రైతులు నష్టపోయారని అన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పతకం రాష్ట్రంలో అమలు చేసి ఉంటే రైతులకు ఈ నష్టం వచ్చి ఉండేది కాదని రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మొంథా తుఫాన్ దాటికి నష్టపోయిన రైతులకు అండగా ఉంటామన్నారు. ఈసారి సన్న వడ్లకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 బోనసల్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాలు పట్టని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. గతేడాది మాదిరిగానే ఈసారి కూడా తెలంగాణలో పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా పూర్తి స్థాయిలో సిద్ధమైందని, ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 122 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, దళారులను నమ్మి రైతులు పంటను తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు చివరి క్వింటాల్ వరకు పత్తిని కొనుగోలు చేస్తామన్నారు. కేంద్రం ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా రైతులకు ఎరువుల ధరలు భారం పడకుండా పాస్పాటేక్ పోటాష్ ఎరువులకు సంబంధించి న్యూట్రియట్టే బెస్ట్ సబ్సిడీ రేట్ 202526 రబీ సీజన్ (అక్టోబర్ 1. 2025 మార్చ్ 31.2026)లో అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల అవసరాలకు అనుగుణంగా 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా డిమాండ్‌కు గాను 10.28 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించిందని, ఇందులో ఇప్పటికే 9.79 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా అయ్యిందని, ఇది గత ఏడాది ఖరీఫ్ సీజన్ కంటే 13,000 మెట్రిక్ టన్నులు ఇది ఎక్కువన్నారు. గోదావరిఖనిలో రోడ్డు విస్తరణ పేరుతో 46 దారి మైసమ్మ ఆలయాలను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిరచారు. రోడ్డుకు అడ్డుగా ఉన్నాయనే కారణంతో ఆలయాలను కూల్చివేసిన అధికారులు మసీదులను ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. ఎవరి మెప్పుకోసం మూకుమ్మడిగా మైసమ్మ ఆలయాలను కూల్చివేశారని ప్రశించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, కడారి అశోక్ రావు, కార్యదర్శులు నారాయణ స్వామి, శివంగారి సతీష్, ఉపాధ్యక్షులు శనిగరపు రమేష్, రాంసింగ్, శిలవేరు ఓదెలు, పర్శ సమయ్య, జంగా చక్రదర్ రెడ్డి, అక్కపల్లి క్రాంతి, బెజ్జంకి దిలీప్, ఫహీమ్, కొమ్ము తిరుపతి, కూకట్ల నాగరాజు, రాజేంద్ర ప్రసాద్, జగన్, బండ కరుణాకర్, సందీప్, వేల్పుల లక్ష్మి ్మనారాయణ, కుక్క వంశీ, సోడా బాబు, నూనెటి వెంకటేష్, వేల్పుల శ్రీను తదితరులున్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

పంట కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనాతో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలుపై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే.రామ కృష్ణ రావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ పెద్దపల్లి నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ఈ వీసిలో పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి 3 లక్షల 41 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంతో జిల్లాలో 394 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేశామని తెలిపారు. రాబోయే 20 రోజులలో 1.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవోపేతంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

## పోటెత్తిన భక్తజనం భద్రతా ఏర్పాట్లపై సీపీ అంబర్ కిషోర్ ఝా సంతృప్తి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా,దేవునిపల్లిలో కొలువైన శ్రీ లక్ష్మీ ్మ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఈ నెల 5న కల్యాణ మహోత్సవం ముగియగా, ప్రస్తుతం రథోత్సవ కార్యక్రమం జరుగుతోంది. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి గాంచిన స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. నవంబర్ 05 నుండి ఇప్పటివరకు సుమారు రెండు లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ముద్దసాని శంకర్ తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు.భక్తులు త్వరగా దర్శనం చేసుకునేందుకు వీలుగా చలవ పందిర్లు, శామియానాలు వంటి సౌకర్యాలు కల్పించారు.ఈ సందర్భంగా ఈవో శంకర్ మాట్లాడుతూ భవిష్యత్తులో భక్తుల సౌకర్యార్థం శాశ్వత గాల్వా షెడ్లు,కల్యాణ మండపం,మెరుగైన త్రాగునీరు మరియు వంటగది సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు.శిథిలావస్థకు చేరిన దేవాలయాన్ని భక్తుల విరాళం రూ.10 లక్షలు మరియు ప్రభుత్వ గ్రాంట్ రూ.50 లక్షల సహాయంతో పునఃనిర్మించినట్లు ఈవో వివరించారు.వచ్చే సంవత్సరం నాటికి దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.




### బందోబస్తు పర్యవేక్షణపై సీపీ సంతృప్తి

బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు పటిష్ట ఏర్పాట్లు చేశారు.సోమవారం రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా స్వామివారి ఆలయాన్ని సందర్శించి, భక్తుల రద్దీని,భద్రతను ఇతర ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. భద్రతా చర్యల్లో భాగంగా పెద్దపల్లి పోలీసు బృందం పటిష్ట బందోబస్తు నిర్వహించిందని, రద్దీ నియంత్రణ,పార్కింగ్ వంటి అంశాలపై సీపీ సంతృప్తి వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులతో సీపీ స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న అనంతరం,సీపీ అంబర్ కిషోర్ ఝా ఆలయ కమిటీ సభ్యులకు,పోలీస్ శాఖ అధికారులకు అభినందనలు తెలిపారు.ఈ పర్యవేక్షణలో సీపీతో పాటు పెద్దపల్లి డీసీపీ పుల్ల కరుణాకర్, సీఐలు కొండపాక ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ బర్ల అనిల్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ పురుషోత్తం, ఇతర ఎస్సైలు జె లక్ష ్మణరావు,బుద్దె మల్లేష్, రాజమణి, శ్రీధర్, పాల్గొన్నారు.

---

## చిన్ననీటి పారుదల

# సర్వే పకడ్బందీగా చేయాలి

శాఖల అధికారులు సమన్వయంతో పని చేయండి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



చిన్న నీటి పారుదల వనరుల సర్వే పకడ్బందీగా చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చిన్న నీటి పారుదల వనరుల సర్వే పై డీఆర్డీఓ, వ్యవసాయ, ఈఈ పీఆర్, నీటి పారుదల శాఖ, సెస్, సీపీఓ తదితర శాఖల డిస్ట్రిక్ట్ లెవెల్ స్టీరింగ్ కమిటీ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న నీటి పారుదల వనరుల సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు వేల హెక్టార్ల లోపు విస్తీర్ణం ఉన్న జల వనరుల సర్వే మొబైల్ అప్లికేషన్ ద్వారా చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వెల్లడించారు. ఛార్జ్ ఆఫీసర్ గా తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు సూపర్వైజర్ గా ఉంటారని, జీపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏఈఓలు ఎన్యూమరేటర్లుగా కొనసాగుతారని తెలిపారు. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు ఇతర జల వనరుల వివరాలు సేకరించడంపై అందరూ ఎన్యూమరేటర్లకు ఆయా తహసీల్ కార్యాలయాల్లో తహసిల్దార్, ఎంపీఎస్ఓ, నీటిపారుదల శాఖ ఏఈలు, ఎంపీడీఓలు ఈ సర్వేపై శనివారంలోగా శిక్షణ పూర్తి చేయాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ ఇతర శాఖల అధికారులు తమ శాఖకు సంబంధించిన వివరాలను సర్వే చేస్తున్న అధికారులకు అందజేయాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వేములవాడ ఆర్డీవో రాధాభాయ్, సీపీఓ శ్రీనివాసాచారి, డీఆర్డీఓ శేషాద్రి, డీఏఓ అఫ్జల్ బేగం, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో

# ఆత్మహత్యాయత్నం

పురుగుమందు డబ్బాలతో భూబాధితుల ఆందోళన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కౌలుకు ఇచ్చిన భూమిని తన పేరిట మార్పించుకుని దర్జాగా పట్టా చేయించుకున్న వ్యక్తికే అధికారులు మద్దతునిస్తున్నారని ఆరోపిస్తూ,కరీంనగర్ కలెక్టరేట్ ప్రజావాణి లో పురుగుల మందు డబ్బాలతో సోమవారం బాధితులు ఆందోళనకు దిగారు. తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా మూడేళ్ల నుంచి తిరుగుతున్నా, మా భూమి మాకు ఇప్పించటంలేదని వాపోతూ నిరసనకు దిగారు.వివరాల్లోకి వెళ్తే.. గన్నేరువరం మండలంలోని గోపాల్పూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి అయిలయ్య, వీరయ్య, నర్సయ్య, రాములు అనే నలుగురు అన్నదమ్ములకు గ్రామంలోని సర్వే నెంబర్ 179లో 8ఎకరాల39 గుంటల భూమి ఉంది. కాగా ఇందులో 5ఎకరాల 36 గుంటల భూమి ఇదే గ్రామానికి చెందిన సిరిగిరి కనుకయ్య అనే వ్యక్తి తన పేర పట్టా చేయించుకున్నాడని బాధితు కుటుంబాల సభ్యులు పేర్కొన్నారు. మూడేళ్ల క్రితం నుంచి అతని పేర పట్టా మారినట్లు రికార్డుల్లో ఉండగా, తమను భూమిలోకి రానివ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై గతంలోనే తాము పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదుచేశామన్నారు.సమస్య పరిష్కరించకుండా తమనే కులం పేరుతో దూషిస్తూ, రెవెన్యూ అధికారులు బెదిరింపులకు పాల్పడుతుండగా, ప్రజావాణికి వచ్చి పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే పరిష్కరించాలంటూ తహసీల్దార్ కి, కలెక్టర్ లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేసినా, ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజావాణికి వస్తే కలెక్టర్ సైతం అధికారుల మాటలే నమ్ముతుందని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులంతా ఏకమై భూకబ్జాదారులకే మద్దతు తెల్పుతున్నారని ఆరోపిస్తూ వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అడ్డుకుని పురుగుల మందు డబ్బాలు లాక్కొని కింద పోసి, ఖాళీ డబ్బాలు భవనం పైకి విసిరేశారు.వారినుండి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం పోలీసులు బాధితులను సముదాయించి, ఇంటికి తిప్పిపంపడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

## ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాలు పంచుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించేందుకు ఐఎంఏ హాలులో శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ, రోటరీ క్లబ్, ఆపి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగులకు అండగా నిలిచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 20 ఏళ్ల క్రితమే గుజరాత్ నుంచి ప్రత్యేక బృందాన్ని జగిత్యాలకు తీసుకువచ్చి సుమారు 250 మంది దివ్యాంగులకు నాలుగు నుంచి ఐదు లక్షల రూపాయలు వెచ్చించి 55 ట్రై సైకిల్లు, క్యాలిపర్స్, జైపూర్ పుట్స్, ఆర్టిఫిషియల్ హాండ్స్ అందించడం జరిగిందన్నారు ఎంతోమంది మాజీ మంత్రులు సైతం పాల్గొని కార్యక్రమాలను చూసి అభినందించారన్నారు. ప్రభుత్వ సహకారంతో సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు. ఈరోజు ఐఎంఏ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జైపూర్ పుట్స్ అందించేందుకు కొలతలు తీసుకుని కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి రఘు చందర్, నిజామాబాద్ జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు శ్యామ్ అగర్వాల్, మంచాల కృష్ణ,చారి, కొత్త ప్రతాప్, రాజు, ఐఎంఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ హేమంత్, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ సుధీర్, మునిసిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల క్లబ్ కార్యదర్శి ముస్కు రామ్ గోపాల్ రెడ్డి, సిఐ కరుణాకర్, నాయకులు అనిల్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ వారి మన ఊరు, మన బాధ్యత

### ఆన్లైన్ బెట్టింగ్, గంజాయి నిర్మూలనకు కృషి

### సిఐ సదన్ కుమార్

చిగురుమామిడి, ప్రభాత వార్త:





గ్రామాల్లో రోజు రోజుకు మత్తుకు బానిసై చిత్తు అవుతున్న యువత డ్రగ్స్, గంజాయి వాడకాన్ని పారద్రోలాలని, ఆన్లైన్ బెట్టింగ్ తో జీవితాన్ని చిన్నా భిన్నం చేసుకోవద్దని తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ విలేకరుల సమావేశంలో మండల యువతను కోరారు. సోమవారం రోజున చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మన ఊరుమన బాధ్యత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో విలేజ్ పోలీస్ ఆఫీసర్లను నియమిస్తున్నట్లు, గ్రామాల్లో గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించినా, అమ్మినా, రవాణా చేసినా, సాగు చేసినా, ఆన్లైన్ బెట్టింగ్ ఆడినా, ఇతరులచే ఆడించినా నేరంగా పరిగణించి చట్ట పర చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. ఇక నుండి మీ గ్రామాల్లో జరిగే అసాంఘిక కార్య కలాపాల గురించిన సమాచారం ఏదైనా ఉంటే నేరుగా మీ గ్రామ పోలీస్ రక్షక బట అధికారి (వీపీవో)కి ఇచ్చి మీ ఊరి బాధ్యత ను నెర వేర్చాలని సిఐ కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో గోడ పోస్టర్ ఆవిష్కరించి మన ఊరును మనమే కాపాడుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సై ఆర్ సాయికృష్ణ, ఏ ఎస్సై వి తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సహకార సంఘాలు ఆయిల్ ఫామ్ పంటను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆయిల్ పామ్ సాగును వ్యవసాయ సహకార సంఘాలు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయిల్ ఫామ్ పంటపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ సాగును మరింత విస్తృత పరిచే దిశగా,రైతులను వ్యవసాయ శాఖ, అధికారులు,సహకార సంఘాల, మండల చైర్మన్లు ప్రోత్సహించాలని, అధిక సంఖ్యలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ పరిధిలో కనీసం 100 ఎకరాలలో రాబోయే యాసంగి సీజన్ లో ఆయిల్ పామ్ పంట వేయించాలని అన్నారు. యాసంగి సీజన్ లో 2000 ఎకరాలకు తగ్గకుండా ఆయిల్ పామ్ పంట విస్తరణ జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. శ్రీరాంపూర్ మండలంలో నిర్మాణం అవుతున్న తిరుమల ఆయిల్ కమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 6 నుంచి 8 నెలల లోపు నిర్మాణం పూర్తవుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రతి ఎకరం ఆయిల్ పామ్ సాగు లో మొక్కలు నాటేందుకు, డ్రిప్ ఇరిగేషన్ కు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని, వీటికి అదనంగా మొదటి నాలుగు సంవత్సరాలు ఆయిల్ పామ్ సాగు చేసే ప్రతి ఎకరానికి ప్రోత్సాహకం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ సాగు వల్ల మొదటి 3 సంవత్సరాల అంతర్ పంటల సాగుతో ఆదాయం పొందవచ్చని, నాల్గవ సంవత్సరం నుంచి లక్ష వరకు ఎకరానికి ఆదాయం సమకూరుతుందని, ఆయిల్ పామ్ మొక్క ఒక్కసారి నాటితే 30 ఏళ్ల వరకు రాబడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మొక్కలు నాటినప్పటి నుంచి మూడేళ్ల వరకు మొక్కజొన్న , మిర్చి, కూరగాయలు, వేరుశనగ అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చని , వరి, పత్తి వంటి పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్ సాగుతో చేకూరే ప్రయోజనాలు రైతులకు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## 2న జిల్లాస్థాయి యువ కళాకారుల ఎంపిక

మహబూబాబాద్ టౌన్, నవంబర్10,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లాస్థాయి యువ కళాకారులను ఈ నెల 12న స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఒలేటి జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ పోటీలో పాల్గొనే వారి వయసు 15నుండి 29లోపు ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించిన వారిని రాష్ట్రస్థాయి యువజనోత్స వాలకు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జనవరి 10నుండి12వరకు ఢిల్లీలో జరిగే జాతీయ యువజనోత్స వాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొనే వారు జిల్లా క్రీడల కార్యాలయంలో స్వయంగా గాని లేదా వాట్సప్ నెంబర్ 9440630681లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

## బాల్య వివాహాలపై అవగాహన

చిన్నగూడూరు,నవంబర్10,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి మాట్లాడుతూ బాల్యవివాహాల వలన జరిగే అనా ర్థాలను వివరించారు. అదేవిధంగా హెల్ప్‌లైన్ నెంబర్లు 1098,181, 100,1930 నెంబర్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఓ లలిత, పోలీస్ సిబ్బంది, చైల్డ్‌లైన్ అనిల్, చక్రధర్, కైలాష్ సత్యార్థి, చిల్డ్రన్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ చిత్తారి సోమన్న, అరుణ, సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం.. మండలంలోని కమ్మరిపేట తండాకు చెందిన మాలోతు రాంరెడ్డి వట్టిమల్ల మూలవాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. కేసు నమోదు చేసుకొని, కోర్టులో హాజరు పరచగా జడ్జి 13 రోజుల కష్టడి విధించారని పేర్కొన్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఉపేక్షి చేది లేదని, వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తానని ఎస్సై అన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### జిల్లా అదనం కలెక్టర్ రాజా గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఆయిల్ పామ్ సాగు తో అధిక లాభాలు ఉంటాయని జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ పేర్కొన్నారుజిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణములో ఇక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలూ భాగస్వామ్యం కానున్నాయి. సంవత్సరానికి నిర్దేశించిన 3750 ఎకరాల లక్ష్యము చేరుకోలేకపోవడంతో రైతుల ద్వారా కొనసాగుతున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఆయిల్ పామ్ సాగులో భాగస్వామ్యం చేయాలని అధికారులు నిర్ణయించారు.ఈ మేరకు అక్టోబర్ 22 తేదీన ఆదేశాలు జారీ చేశారు.వారి ఆదేశాల మేరకు ప్రతి ప్యాక్స్ పరిధిలో 100 ఎకరాల విస్తీర్ణములో రైతులను గుర్తించి ఆయిల్ పామ్ మొక్కలు నటించాలని సంప్రదాయ వరి,ఇతర పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ వైపుకు ఆసక్తి చూపేల రైతులను ప్రోత్సహించాలని సహకార శాఖ కమిషనర్ ఆదేశించారు ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజాగౌడ్ డి ఎ వో బాస్కర్, డి హెచ్ ఎస్ ఒశ్యామ్ ప్రసాద్, డి సి ఓ మనోజ్ కుమార్,అన్ని మండలాల ఏవోలు, హెచ్ ఓ లు, ఏ ఈ ఓ లు, హెచ్ఈఓ లు, పాక్స్ సీఈవోలు, లోహియా కంపనీ సిబ్బంది, డ్రిప్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న భీమన్న చెంత భక్తుల రద్దీ..

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర భీమేశ్వర స్వామి చెంత భక్తుల రద్దీ నెలకొంది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూ లైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలు లో పాల్గొన్నారు. 35 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో



## పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం ,భోగ చిన్న జి ఆర్,వీరబత్తిని శ్రీనివాస్,బాలే శేఖర్,క్యాదసు నవీన్,పద్మశాలి సంఘం సభ్యులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.